01 page 10_01 page 10.qxd 09-03-2026 PM 11:07 Page 1

కర్నూలు | నంద్యాల
వార్త
10 మార్చి 2026 మంగళవారం పేజీలు 4

# శృంగేరి శారదపీఠం మహాస్వామి.. ఆలయ సందర్శన



**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి09, ప్రబాతవార్త**
శృంగేరి శారదపీఠం ఉత్తరాధికారి జగద్గురు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి సోమవారంనాడు ఆలయానికి విచ్చేసి శ్రీస్వామిఅమ్మవార్లను సేవించారు. ఆలయం వద్దకు చేరుకున్న పీఠాధిపతి వారికి సంప్రదాయాన్ని అనుసరించి రాజగోపురం వద్ద ఈఒ. యం. శ్రీనివాసరావు, ధర్మదకర్తల మండలి సభ్యులు భరద్వాజశర్మ, అర్చకస్వాములు, వేదపండింతులు, ఆలయ విభాగం అధికారులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వారు శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని పూజాదికాలు నిర్వహించారు. తరువాత అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ఆశీర్వచన మండపంలో జగద్గురు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి వారి గౌరవార్ధం వేదగోష్టి నిర్వహించబడింది. తరువాత గురవందన కార్యక్రమం జరిపించబడింది. అనంతరం మహాస్వామివారు అనుగ్రహభాషణం చేసారు. ఈ సందర్భంగా వారు సనాత నధర్మం యొక్క విశిష్టత, శ్రీశైలక్షేత్ర మహిమా విశేషాలు, శివానందలహారి-సౌందర్యలహరి స్తోత్రాల విశేషాలను వివరించారు. చివరగా మహాస్వామివారు భక్తులందరికి ఆశీర్వచనాలను అందజేసారు.



# మీ భూమి.. మీ హక్కు నెరవేర్చిన ఘనత.. కూటమిదే..!



- దుర్మార్గమైన పాలన నుండి రైతులకు విముక్తి కలిగించాం
- రాయలసీమను హార్టికల్చర్ హబ్బుగా మారుస్తా..
- ముఠాలు వద్దు గ్రామాలే అభివృద్ధి ముద్దు
- కాలం మారింది ఒకరు కాదు ముగ్గురు ముద్దు
- రూపాయి అవినీతి లేకుండా కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నాం
- గత ప్రభుత్వంలో అన్ని కుంభకోణాలు వివాదాలే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

• వివరాలు 2లో

*డోన్, ప్రభాతవార్త :*



**ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఏవైతే హామీ ఇచ్చామో వాటిని తూచ తప్పకుండా అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు సోమవారం డోన్ నియోజకవర్గం లోని కొత్త బురుజు గ్రామంలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులకు రాజా ముద్ర తో కూడిన నూతన పాస్ పుస్తకాలను ఆయన రైతులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..**





గత ప్రభుత్వం వల్ల రెవెన్యూ శాఖలో హస్తవస్తం చేసిందని లో గతంలో మంత్రిగా ఉన్న వ్యక్తి ఒక సాధన రైతు భూమిని తన అనుచరులు కట్టబెట్టారని విమర్శించారు గత ప్రభుత్వంలో 1. 95 కోట్ల ఎకరాలను 22 ఏ లో పెట్టారు ప్రైవేట్ భూమిని ఇష్టానుసారంగా చేశారు అడిగిన భూమి ఇవ్వకపోతే వాటిని 22 ఏ లో పెట్టేసేలా గత ప్రభుత్వ వివరించిందని దీనిని గ్రహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టాన్ని తీసివేసే బాధ్యత తీసుకుంటానని చెప్పిన మాటకు కట్టుబడి అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుచేసి రైతుల కోసం మీ భూమి మీ హక్కు అంటూ రాజు ముద్ర తో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను...

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి టీజీ భరత్



**కర్నూలు హాస్పటల్ మార్చి 9 ప్రభాతవార్త :**
కర్నూలు నగరంలోని పెద్ద మార్కెట్ వద్ద ఉన్న జామియా మసీదులో రాష్ట్ర మంత్రి టీజీ భరత్ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ముందుగా ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు పండ్లు తినిపించి ఉపవాస దీక్షను విరమింపజేశారు. ఆ తర్వాత ముస్లిం సోదరులకు విందును మంత్రి టీజీ భరత్ వడ్డించారు. ముస్లింలకు రంజాన్ పండుగ ఎంతో పవిత్రమైందన్నారు. అందరూ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

## సిఎంను కలిసిన భూమా

**నంద్యాల, మార్చి 9, ప్రభాతవార్త ప్రతినిధిః**



నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి సోమవారం డోన్‌కు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి నంద్యాల అసెంబ్లీలోని పలు సమస్యలను వివరించారు. స్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానూకులంగా ఉన్నట్లు పేర్కొన్నారు.

## శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి09, ప్రబాతవార్త :**



లోక కల్యాణం కోసం షష్టిని పురస్కరించుకోని దేవస్థానం సోమ వారం నాడు ఉదయం ఆలయ ప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్య స్వామి (కుమారస్వామి)వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తి కానక్షత్రం, షష్టి తిథి రోజులలో శ్రీసు బ్రహ్మణ్య స్వామివారికి ఈ విశేష అభిషేకం మరియు పూజది కాలు దేవస్థానం సేవగా (సర్కారి సేవగా) నిర్వహించబడు తున్నాయి. కుమారస్వామివారికి పూజల జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో అటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపో తాయి. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌబాగ్యలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించ కుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలగాలని, వాహన ప్రమాదాలు మొదలైనవి జరుగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. ముఖ్యంగా వివిధ పళ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

## అర్జీలు రీ ఓపెన్ కానివ్వొద్దు : నగరపాలక సంస్థ కమిషనర్

**కర్నూలు మున్సిపల్, మార్చి 9, ప్రభాతవార్తః**
ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక కార్య క్రమానికి వచ్చే అర్జీలు రీఓపెన్ కానివ్వొద్దని నగర పాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగర పాలక సమావేశ భవనంలో నిర్వహించిన



పీజీఆర్ఎస్‌కు 9 అర్జీలు వచ్చాయని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, ఎస్ఈ రమణ మూర్తి, ప్రజారోగ్యధికారి డా. నాగప్రసాద్, ఎంఈ మనోహార్‌రెడ్డి, ఇంచార్జీసిటి ప్లానర్ వై వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను వేగంగా పరిష్కరించండి

: పెండింగ్ లేకుండా దరఖాస్తులపై చర్యలు తీసుకోవాలి
: రీఓపెన్ అయిన అర్జీలపై ప్రత్యేక పర్యవేక్షణ



**కర్నూలు, మార్చి 09, ప్రభాతవార్త :**
ప్రజా ఫిర్యాదులను నాణ్యతతో పాటు వేగవంతంగా పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి సమస్యల వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి దరఖాస్తును సమయానుకూలంగా పరిశీలించి పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఓపెన్ చేసి పరిశీలించాల్సి ఉన్నప్పటికీ ప్రస్తుతం కొన్ని అర్జీలు ఇంకా ఓపెన్ చేయలేదని తెలిపారు. ఇటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అర్జీదారులకు అందజేసే ఎండార్స్‌మెంట్లు స్పష్టంగా, పారదర్శకంగా ఉండాలని తెలిపారు. రీఓపెన్ అయిన అర్జీలపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని, అవి మళ్లీ పెండింగ్ లో పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ సి. వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడీ చిరంజీవి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## డోన్‌ను కర్నూలు జిల్లాలోకి.. మార్చండి

**డోన్ మార్చి 9 ప్రభాతం :**
డోన్ నియోజకవర్గం ను కర్నూలు జిల్లాలోకి మార్చాలని డోన్ ఎమ్మెల్యే కోట్ల జై సూర్య ప్రకాష్ రెడ్డి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు సోమవారం డోన్ మండలం కొత్త బురుజు గ్రామానికి వచ్చిన ముఖ్యమంత్రి కి డోన్ నియోజకవర్గ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు ముఖ్యంగా డోన్ నియోజకవర్గం ఉందని నియోజకవర్గానికి అన్ని విధాలుగా హంద్రీనీవా నీటిని అందించాలని కోరారు అదేవిధంగా నియోజకవర్గ ప్రజల కోరిక డోన్ నియోజకవర్గాన్ని కర్నూలు జిల్లాలోకి మార్చి మా కోరిక నెరవేర్చాలని ప్రజల విన్నపాన్ని ముఖ్యమంత్రికి వివరించారు అదేవిధంగా బుడగ జంగాల వారికి ఎస్సీ రిజర్వేషన్ కింద ఏర్పాటు చేయాలని ఏర్పాటు చేయాలని కోరారు ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి అడిగిన ప్రతి విషయాన్ని నెరవేర్చడానికి కృషి చేస్తానని ముఖ్యమంత్రి నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో ప్యాపిలి మండలం పో దొడ్డి గ్రామానికి చెందిన రైతుకు చెందిన పొలాన్ని మాజీ మంత్రి బుగ్గన అనుచరులకు కట్టబెట్టారని రైతు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే జాయింట్ కలెక్టర్ ను ఆర్డిఓ ని పిలిపించి పూర్తిగా సమస్యను పరి శీలించి రైతుకు న్యాయం చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్ బీసీ జనార్ధన్ రెడ్డి ఎన్ఎండి ఫరుక్ ఎమ్మె ల్యేలు గౌరీ చరిత మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ యువ నాయకుడు కోట్ల రాఘ వేందర్ రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు రాజా నారాయణమూర్తి గుండా ల జయరాముడు వెంకట్ నాని పల్లె శ్రీనివాస్ యాదవ్ రైతులు తదితరులు పాల్గొన్నారు



# సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో.. అధికారుల కొరత..!

: రెండు నెలలుగా రెగ్యులర్ సబ్‌రిజిస్ట్రార్ గైర్హాజరు
: నందికొట్కూరు నుండి ఇన్చార్జి రాక
: ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు



**బనగానపల్లె, మార్చి 9, ప్రభాతవార్త :**
బనగానపల్లె రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రోజుకు సుమారు 20 నుండి 25 వరకు రిజిస్ట్రేషన్లు జరుగుతున్నప్పటికీ శాశ్వత అధికారి లేకపోవడం వల్ల ప్రజలు గంటల తరబడి కార్యాలయంలో వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ముఖ్యంగా

**బనగానపల్లె రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రెగ్యులర్ సబ్‌రిజిస్ట్రార్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక్కడ పనిచేస్తున్న రెగ్యులర్ సబ్‌రిజిస్ట్రార్ సెలవులో ఉండటంతో దాదాపు రెండు నెలలుగా సీనియర్ అసిస్టెంట్ ఇన్చార్జి సబ్ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఇన్చార్జి అధికారి నందికొట్కూరు నుండి ప్రతిరోజూ బనగాన పల్లెకు వచ్చి రిజిస్ట్రేషన్ పనులు నిర్వహిస్తున్నారు. నందికొట్కూరు నుండి బనగానపల్లె వరకు సుమారు 90 నుంచి 100 కిలోమీటర్ల దూరం ఉండటంతో కార్యాలయ పనులు ఆలస్యంగా జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.**



రైతులు, సాధారణ ప్రజలు తమ పనుల కోసం ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా విభజన దస్తావేజులు, సవరణ దస్తావేజులు, హక్కు విడుదల దస్తావేజులు, వీలునామా దస్తావేజులు, జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ (జిపిఏ) వంటి ముఖ్యమైన దస్తావేజులను రిజిస్టర్ చేయడం లేదని ప్రజలు అంటున్నారు. ప్రస్తుతం కేవలం విక్రయాలు, దానవిక్రయాలు, రసీదులు మాత్రమే రిజిస్టర్ చేస్తున్నట్లు సమాచారం. ఇక ఇన్చార్జి వ్యవస్థ కారణంగా స్టాంప్ వెండర్లకు సరిపడా స్టాంపులు అందడం లేదని, దీంతో ప్రజలు స్టాంపుల కోసం ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. అయితే కార్యాలయంలో స్టాంపులు ఎక్కువగా ఉన్నాయనే వినికిడి కూడా ఉంది. ఈ సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించి బనగానపల్లె రిజిస్ట్రేషన్ కార్యాలయానికి రెగ్యులర్ సబ్‌రిజిస్ట్రార్‌ను నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రజా ఫిర్యాదులపై.. చట్టపరమైన చర్యలు

: పోలీస్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 65 ఫిర్యాదులు

**కర్నూలు, మార్చి 09, ప్రభాతవార్త :**
జిల్లాలో ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, చట్టపరంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశించారు. సోమవారం కర్నూలు కొత్తపేటలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను స్వయంగా వినిపించి, ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి మొత్తం 65 ఫిర్యాదులు అందాయి. వాటిలో ఉద్యోగాల పేరుతో మోసం, ఆస్తి వివాదాలు, కుటుంబ సమస్యలు, లోన్ మరియు ఇన్సూరెన్స్ సంబంధిత సమస్యలు వంటి వివిధ అంశాలపై ప్రజలు ఫిర్యాదులు చేశారు. కార్యక్రమానికి వచ్చిన అన్ని ఫిర్యాదులపై చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, కర్నూలు డీఎస్పీ జె. బాబు ప్రసాద్, సీఐ శివ శంకర్ పాల్గొన్నారు.



# మీ భూమి.. మీ హక్కు నెరవేర్చిన ఘనత.. కూటమిదే..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఏర్పాటు చేసి జరిగిందన్నారు అప్పీల్ కు వెళ్లడానికి కూడా వీలు లేకుండా చేయాలని గత ప్రభుత్వం చూశారని విమర్శించారు ఇదే జిల్లాలో పాణ్యం నియోజక వర్గంలో పట్టాదార పాస్ పుస్తకాన్ని కాల్చి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తామని అధికారంలోకి రాగానే రద్దు చేశారని మీ రికార్డులలో తప్పులను సరిదిద్దుతున్నామని ప్రజలకు వివరించారు వారసత్వంగా వచ్చిన భూములు సొంత శ్రమతో కొనుగోలు చేసిన భూములకు చెందిన పుస్తకాలపై ఫోటోలు వేసుకొని ఫోటోలు పిచ్చితో జీవితాలతో ఆడుకునే పరిస్థితి గత ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు సర్వే రాళ్లపైన ఫోటోలు ముద్రించుకున్నారని దాదాపు 750 కోట్ల ఫోటోలు ఖర్చు చేశారని విమర్శించారు నేను ఎక్కడికి వెళ్ళినా భూ సమస్యలపై కట్టలు కట్టలు అర్జీలు వచ్చాయని పేర్కొన్నారు వాళ్లు చేసిన ఒక దుర్మార్గమైన పనిని సరిదిద్దడానికి దాదాపు 20 నెలలు పట్టిందని తెలిపారు రైతుల సమక్షంలోనే మీ భూమి కొలతలు తీసుకునే రైతులు ఆమోదంతో మీ భూమి వివరాలు తో పుస్తకాలు ఇస్తున్నాం. భూ రికార్డులు తార్మర్ చేయకుండా పక్కగా పట్టాయిస్తున్నామని క్యూ ఆర్ కోడ్ విధానాన్ని తీసుకొచ్చామని ఎవరు రికార్డులు తార్ మార్ చేసిన తెలిసిపోతుందని తెలిపారు ఎమ్మార్వోలు వీఆర్వోలు తప్పు చేసిన బ్లాక్ చైన్ టెక్నాలజీ ద్వారా తెలిసిపోతుందని నేను ఇచ్చిన పట్టాదారు పాస్ పుస్తకాలను ట్యాంపర్ చేయ లేరన్నారు రూపాయి అవినీతి లేకుండా కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు ఇస్తున్నామని తెలిపారు ఎవ్వరు ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేకుండా పట్టా ఇప్పించే బాధ్యత నాదే అని చెప్పుకొచ్చారు 16,816 గ్రామాలు ఉన్నాయి అందులో 6,860 గ్రామంలో సర్వే గత ప్రభుత్వంలో చేశారని తప్పులు తొడగల్లో 19.93 లక్షల పుస్తకాలు ఇచ్చారని రికార్డులు తారుమారు చేసి ఇచ్చారని విమర్శించారు అవన్నీ పక్కన పెట్టేసి బల్లి కొత్త రైతులకు పుస్తకాల అందిస్తున్నామని పేర్కొన్నారు గత పాలకులు చేసిన తప్పును సరిదిద్దుతూ ప్రభుత్వమే ఉచితంగా పట్టాలిస్తుందని రిజిస్ట్రేషన్ విధానం కూడా సులభతరం చేస్తున్నావని గత ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందని విమర్శించారు మూడు పార్టీలు కలిసి కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేశామని రాష్ట్రానికి పూర్వ వైభవాన్ని తీసుకొస్తా మొన్న మాటలు నమ్మి అధికారం ఇచ్చారని నంద్యాల జిల్లాలో పార్లమెంట్ తో సహా 8 మందిని గెలిపించారన్నారు సీమలో ఏడు సీట్లు తప్ప అన్నింటి కూటమి అభ్యర్థులను గెలిపించుకున్నామన్నారు ప్రజాహిత కోసం కూటం ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు గత ప్రభుత్వంలో అన్ని కుంభకోణాల వివాదాలు ఎక్కువ పేదల ఆరోగ్యం కంటే వారికి డబ్బులే ముఖ్యమని అన్నారు 30 వేల మంది కల్తీ మద్యం తాగి గత ప్రభుత్వంలో చనిపోయారని విమర్శించారు ఎక్సైజ్ శాఖలో నెలకు 100 కోట్లు అవినీతి చేశారని గత ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు ప్రజల జీవితాలు ఆరోగ్యంతో ఆడుకుంటున్నారని తెలిపారు తిరుమల లడ్డులో వాడే నెయ్యిని కూడా కల్తీ చేశారని విమర్శించారు సీమల ముఠా నాయకులూ ఉండేవారని ఎన్నికల సమయంలో డబ్బులు కంటే బాంబులు అడిగే పరిస్థితి ఉండేదని ప్రజాస్వామ్యం లో ఇలాంటి దౌర్భాగ్యాలు ఉండకూడదని ఈ ప్రాంతంలో ముఠా తగాదాలను తుది ముట్టించామన్నారు డోన్ నియోజకవర్గం లో 30 చెరువులకు హంద్రీవా ద్వారా నీళ్ల ఇచ్చామన్నారు హంద్రీ నివాను నగరి గాలేరు ఎస్సార్ బీసీ తెలుగు గంగకు ఎన్టీఆర్ శ్రీకారం చుడితే వీటిని పూర్తి చేసి అదృష్టం నాకు దక్కింది భగీరథుని స్ఫూర్తితో సీమలో ప్రతి ఎకరాకు నీళ్ల ఇవ్వాలనేదే నా సంకల్పం అని పేర్కొన్నారు అన్ని రిజర్వాయర్లకు నీరు ఉండాలని పొలాలన్నీ పచ్చగా ఉండాలి సీమను ఉద్యాన వనంగా తయారు చేస్తానని హామీ ఇచ్చారు రాయల సీమ ఉత్పత్తులను దేశ స్థాయికి పంపి మెరుగైన వెరైటీస్ ఇక్కడికి తీసుకొస్తామని ప్రజలకు సూచించారు అదేవిధంగా కొత్త బురుజు గ్రామంలో ఎటువంటి చిన్న సమస్య రాకుండా రైతులకు అందించాలని జిల్లా కలెక్టర్ రాజకుమార్ గనియాకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్ బీసీ జనార్దన్ రెడ్డి ఎన్ఎండి ఫరుక్ ఎమ్మెల్యే కోట్ల జై సూర్య ప్రకాష్ రెడ్డి జిల్లా ఇన్చార్జి గౌరీ చరిత మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పంపిణీలో అక్రమాలకు పాల్పడితే డీలర్లను తొలగిస్తాం

**– తహసీల్దార్ లక్ష్మీనారాయణ**



**హొలహర్వి, మార్చి 09, ప్రభాతవార్త;** చౌక దుకాణాల డీలర్లు రేషన్ బియ్యం పంపిణీలో అక్రమాలకు పాల్పడితే డీలర్ షిప్ రద్దు చేస్తామని తహసీల్దార్ లక్ష్మీనారాయణ హెచ్చరించారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో చౌక దుకాణాల డీలర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 46 చౌక దుకాణాలు ఉన్నాయని తెలిపారు. చౌక దుకాణంలో నిత్యావసర సరుకులను ప్రతి కార్డుదారునికి పంపిణీ చేయాలని ఆదేశించారు. డీలర్లు ప్రతి నెలా 1వ తేదీ నుంచి చివరి వరకు రేషన్ బియ్యం పంపిణీ చేయాలని సూచించారు. రేషన్ బియ్యం పంపిణీ కొంతమంది డీలర్లు సక్రమంగా పంపిణీ చేయడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయని ఆయన డీలర్లను హెచ్చరించారు. రేషన్ బియ్యం పంపిణీలో అక్రమాలకు పాల్పడే డీలర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎలక్ట్రానిక్ కాటా ద్వారా రేషన్ బియ్యం పంపిణీ చేయాలని సూచించారు. డిప్యూటీ తహసీల్దార్ బ్రహ్మయ్య, ఆర్ఐ రాజశేఖర్, ఆయా గ్రామాల వీఆర్వోలు, డీలర్లు పాల్గొన్నారు.

## మంచి ఆలోచనలతో అద్భుతాలు సృష్టించాలి

**– ఎంపీడీఓ వరలక్ష్మీ – కస్తూర్బా పాఠశాలను పరిశీలించిన ఎంపీడీఓ**

**– పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి**



**హొలహర్వి, మార్చి 09, ప్రభాతవార్త;** విద్యార్థులు మంచి ఆలోచనలతో పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి అద్భుతాలను సృష్టించాలని ఎంపీడీఓ వరలక్ష్మీ అన్నారు. సోమవారం మండలకేంద్రమైన హొలహర్వి కస్తూర్బా పాఠశాలను ఆమె పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి, ఇంటర్ విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. విద్యాబోధనపై ఉపాధ్యాయులు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠాలను బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదో తరగతి, ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే మంచి మార్కులతో ఉత్తీర్ణులు అవుతారని సూచించారు. అనంతరం విద్యార్థులకు ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ పద్మావతి, సీనియర్ అసిస్టెంట్ ఉమామహేశ్వరమ్మ, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసఉలలు, నరసింహా, ఉపాధ్యాయులు ఉన్నారు.

## కన్నడ భక్తులకు అన్నదానం.. ఉచిత మెడికల్ క్యాంపు



**మంత్రాలయం, మార్చి 09, ప్రభాతవార్త;** మంత్రాలయం మండలంలోని చిలకలడోన గ్రామంలో శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున దాసోహ సేవా ట్రస్ట్ శ్రీ బసవన్న క్యాంపు వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం రుద్రస్వామి, అమరేష్, శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ ఉగాది ఉత్సవాల సందర్భంగా గత ఆరు సంవత్సరాల నుంచి శ్రీశైలం వెళ్లే కన్నడ భక్తులు బీజాపుర, జమకండీ, కొప్పల్, బీదర్, అతిని, బెలగావ్ తదితర జిల్లాల నుంచి దాదాపు 800 కి.మీ. శ్రీశైలం వరకు పాదయాత్ర చేస్తున్నారని తెలిపారు. శ్రీశైలం వెళ్లే కన్నడ భక్తులకు ఏడు రోజుల వరకు మహా అన్నదాన కార్యక్రమం, ఉచిత మెడికల్ క్యాంపు భక్తులకు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇక్కడ ప్రధానంగా విద్యుత్ సమస్య, తాగునీటి సమస్య ఉంది, ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గం ప్రజా ప్రతినిధులు గానీ, అధికారులు గానీ, దాతలు గానీ స్పందించి శ్రీశైలం వెళ్లే కన్నడ భక్తులకు, శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున దాసోహ సేవా ట్రస్టు బసవన్న క్యాంపు సేవ చేసే దాతలకు సహకరించి భక్తులకు సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర, వైకుంఠమ్మ, బసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీమా అమౌంట్ చెల్లింపుతో కుటుంబాలకు భరోసా..

**– బాధితులకు శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బీమా పంపిణీలో సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య**



**మంత్రాలయం, మార్చి 09, ప్రభాతవార్త;** బీమా అమౌంట్ చెల్లింపుతో బాధితా కుటుంబాలకు ఆర్థిక భరోసా ఇస్తుందని గ్రామ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య అన్నారు. సోమవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ నుంచి మంజూరైన రూ.4.72 లక్షల చెక్కును మృతుడు వడ్డే రామ్మూర్తి కుమారుడు వడ్డే రవి కిరణ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో ఏడాదికి రూ.30 వేలు ప్రకారం 15 కంతులు చెల్లించాలనే నిబంధనలతో స్థానిక రాఘవేంద్రనగర్ కాలనీకి వడ్డే రామ్మూర్తి పాలసీ తీసుకున్నారని తెలిపారు. దురదృష్టవశాత్తు కంపెనీకి ఒక కంతు చెల్లించగానే లో బీపీతో మృతిచెందారని విషయం తెలుసుకున్న డెవలప్‌మెంట్ ఆఫీసర్ కంతం నరసింహులు కంపెనీకి సమాచారం అందించారన్నారు. కంపెనీ నిబంధనల ప్రకారం విచారణ జరిపి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు అందజేయగా కంపెనీ నుంచి బీమా చెక్కును బాధితా కుటుంబాలకు అందజేశారని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబానికి శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆర్థిక చేయూత ఇచ్చిందని పేర్కొన్నారు.

## బాపనదొడ్డిలో సుంకులమ్మ దేవర ఉత్సవాలు ప్రారంభం



**క్రిష్ణగిరి, మార్చి 9, ప్రభాతవార్త :** మండల పరిదిలోని బాపనదొడ్డి గ్రామంలో సోమవారం రోజు సుంకులమ్మ ,పెద్దమ్మ దేవర ఉత్సవాలు వైభవంగా ప్రారంభం అయినాయి. సాయింత్రం 6గంటల నుంచి 7గంటల వరకు మహాగణపతి పూజ, స్వస్తివాచనం, స్థలశుద్ధి,కంకణాదారణం వంటి కార్యక్రమాలు వేదపండితులు నిర్వహించారు.దేవర దున్నపోతులను పూజలు చేసిన అనంతరం గ్రామంలో ఊరే గింపు నిర్వహించారు.ఇంటింటికి వచ్చి దున్నకు పూజలు నిర్వహించారు. మంగళవారం తెల్లవారుజామున అమ్మవారికి బలిపూజ,హారతి వంటి కార్యక్రమాలు నిర్వహింపబడునన్నారు.ఈ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను తిలకించారు.ఈ ఉత్సవాల సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు చెక్కభజన కోలాటం వంటి వాటిని చేపట్టారు.జాతర సందర్భంగా క్రిష్ణగిరి యస్.ఐ క్రిష్ణమూర్తి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ట్రాన్స్‌ఫారమ్‌ను ఊరుబయట తీసుకెళ్లాలి



**క్రిష్ణగిరి, మార్చి 9, ప్రభాతవార్త :** మండల పరిదిలోని కోయికొండ గ్రామానికి చెందిన గ్రామస్తులు గ్రామంలో రోడ్డు వెంట 11కె.వి విద్యుత్ తీగలు వేయడానికి అధికారులు చూస్తున్నారని గ్రామస్తులు తెలిపారు.గ్రామంలో తీగలు వేయడం వలన రోడ్డు వెంట గృహాలకు ఇబ్బందులు ఏర్పడుతాయన్నారు.ఊరి బయట పోల్‌లను నాటి మరలా ఇప్పుడు రోడ్డు వెంట గృహాల వెంట నాటడం ఎంత వరకు సమంజసం అన్నారు.దసరా పండుగ వచ్చినప్పుడు జమ్మిపూజకు గ్రామస్తులు అందరు హాజరై జమ్మిచెట్టుకు పూజలుచేస్తారు. తీగలు వేయడానికి చెట్టును ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు.ఉన్నాతాదికారులు స్పందించి గృహాల మద్యన తీగలు తీసుకోని పోకూడదని వారు అధికారులను వినతి పత్రంలో సమర్పించి నిరసన తెలియ జేశారు. గ్రామస్తులు మెహన్,లక్ష్మన్న,కృష్ణ,వెంకటరాముడు,పరమేశు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణం పూర్తిచేయరు..ఇబ్బందులు తప్పట్లేదు



**కొత్తపల్లి, మార్చి 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నందికుంట గ్రామంలో రైతు భరోసా, సచివాలయ, ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణ భవనాలు మధ్యలో అగిపోయాయి. ఐదేళ్ళక్రితం వైసీపీ ప్రభుత్వంలో పనులు ప్రారంభించారు మధ్యలోనే వదిలేశారు. దాంతో అగిపోయిన నిర్మాణాలు పిచ్చిమొక్కల్లో కలిసిపోయాయి. ఇరుకు గదుల్లో విధులు నిర్వహిస్తు ఆ కార్యాలయ సిబ్బంది, జనం ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి నిర్మాణాలు త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**పాములపాడు, మార్చి 9, ప్రభాతవార్త:** పాములపాడు మండలంలోని మిట్టకందాల గ్రామంలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. మార్క్‌ఫెడ్ మేనేజర్ నవీన్ మాట్లాడుతూ రబీ సీజన్‌లో పండించిన శనగలను ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధరకు రూ.5875లకు కొనుగోలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శనగలు అమ్మే రైతులు అధార్‌కార్డు, పాసుపుస్తకం, బ్యాంకు అకౌంట్ జిరాక్స్ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చింతల నారాయణ, టీడీపీ నాయకులు భీమ శేఖర్, హరిప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

## టెన్తుక్లాస్ మోడల్ టెస్టు విజేతలకు బహుమతులు



**ఆళ్లగడ్డ, మార్చి 9, ప్రభాతవార్త:** ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఫిబ్రవరి నెలలో నిర్వహించిన ప్రజ్ఞవికాస్ పరీక్షలో ఆళ్లగడ్డ మండలస్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో వచ్చిన విద్యార్థులకు సోమవారం ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి లతీఫ్, కమిటీ మెంబర్లు ప్రజ్ఞ శ్రీరాఘవేంద్ర, శ్రీచైతన్య ఎద్దుల పాపమ్మ స్కూల్స్ మేనేజ్‌మెంట్, ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్, సోషల్‌మీడియాకు అలవాటు పడి చదువులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఇవన్ని పక్కనపెట్టి పోటీ పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. ప్రతి సంవత్సరం ఇలానే పదవతరగతి పరీక్షలకు ముందు విద్యార్థులకు భయం పోగొట్టెందుకు ఈటెన్తు మోడల్ టెస్టు పరీక్ష విద్యార్థులకు ఉపయోగపడుతుందని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కమిటీ మెంబర్లు సంతోష్, ప్రేమానంద్ తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు సిపిఐ పార్టీ ప్రచారం



**అవుకు రూరల్, మార్చి 9, ప్రభాతవార్త :** భారత కమ్యూనిస్టు పార్టీ అవుకు మండలంలో పేద ప్రజల పక్షంగా పోరాటాలు చేస్తు ముందుకు దూసుకెళ్తుందని అందులో భాగంగానే ప్రజలు తనవంతు సహాయ సహకారాలు విరాళాల రూపంలో అందించి పార్టీని బలోపేతం చేయాలని అవుకు మండల సీపీఐ పార్టీ నాయకులు మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. దాతలు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు నాగాంజనేయులు, అందే రమేష్, పుల్లయ్య, రజాక్, బాష, కంబగిరి, పరమేష్, సునీల్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## శనగల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**కొత్తపల్లి మార్చి 9, ప్రభాతవార్త:** రైతన్నల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన శనగల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నాగంపల్లి సొసైటి చైర్మన్ నాగేశ్వర్‌రావు యాదవ్, టీడీపీ క్లస్టర్ ఇంచార్జీ నారపురెడ్డి అన్నారు. వారు సోమవారం మండల పరిధిలోని గోకవరం గ్రామంలో మార్క్‌ఫెడ్ బ్రాంచి మేనేజర్ నవీన్ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి అమీరున్నిసా బేగంతో కలిసి శనగ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శనగల మద్దతు ధర రూ.5875లుగా ప్రభుత్వం నిర్ణయించినట్లు వారు పేర్కొన్నారు. రబీలో పంట నమోదుచేసుకున్న రైతులు అధార్, పట్టాదారు పాసుబుక్కు, బ్యాంకు అంకౌంట్ తీసుకొని రైతుసేవా కేంద్రంలో సిఎం యాప్‌లో నమోదుచేసుకోవాలన్నారు. నమోదుచేసుకున్న రైతులకు పంట కొనే తేదిని చరవాణి ద్వారా తెలుపుతారన్నారు. కొనుగోలు పూర్తిఅయిన తరువాత అధార్‌కు అనుసంధానమైన బ్యాంకు అకౌంట్‌కు డబ్బులు జమచేయనున్నట్లు వారు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో విస్తరణాధికారి నాగశ్రీ, రైతుసేవా సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.



## లయన్స్‌క్లబ్ ప్రతినిధి శ్రీనివాస బోస్‌కు గౌరవ డాక్టరేట్




**కర్నూలు మున్సిపల్, మార్చి 9, ప్రభాతవార్త:** కర్నూలు నగరానికి చెందిన ప్రముఖ సామాజిక సేవా కార్యకర్త, కర్నూలు లయన్స్‌క్లబ్ ప్రతినిధి లయన్ ఎంజేఎఫ్ కశెట్టి శ్రీనివాస బోస్ అంతర్జాతీయ స్థాయి గుర్తింపును సాధించారు. సామాజిక రంగంలో ఆయన చేసిన విశేష కృషికిగాను గ్లోబల్ అక్రిడియేషన్ కౌన్సిల్ (జర్మనీ), సంస్కృతం పురాతన యోగా, విశ్వవిద్యాలయ (జర్మనీ) మరియు యునైటెడ్ నేషన్ ఇంటర్నేషనల్ కౌన్సిల్ సంయుక్తంగా పాండిచ్చేరిలో జరిగిన ప్రత్యేక స్నాతకోత్సవ వేడుకల్లో ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. గత 20 సంవత్సరాలుగా లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ మరియు హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ద్వారా కశెట్టి శ్రీనివాస బోస్ వివిధ హోదాల్లో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తు సమాజ అభివృద్ధి ఎంతో కృషిచేశారు. ఆయన నిరంతర సేవలను గుర్తించిన అంతర్జాతీయ సంస్థలు ఈగౌరవ డాక్టరేట్‌తో ఆయనను సత్కరించాయి. ఈసందర్భండగా డాక్టరేట్ పొందిన కశెట్టి శ్రీనివాస బోస్‌కు లయన్స్ జిల్లా గవర్నర్ పిఎంజెఎఫ్ లయన్ గోపాల డాక్టర్ బాలమద్దయ్య, రాష్ట్ర బ్రహ్మణ సంఘం మాజీ అధ్యక్షుడు రామరాజు, లయన్ రాయపాటి శ్రీనివాస్ ఇతర ప్రముఖులు, బంధుమిత్రులు అభినందించారు. ఈకార్యక్రమంలో చీఫ్ జడ్జి డా.ఎ ప్రభు రాజేంద్రన్, చీఫ్ గెస్ట్ డాక్టర్ జార్జ్ ఫ్రాయిడ్ పీటర్, గ్లోబల్ అక్రిడిటేషన్ కౌన్సిల్ జర్మనీ సభ్యుడు హెచ్ ఇ అంబ్, డా.ఆర్ సురేష్ బాబు గ్లోబల్ పీస్ అంబాసిడర్ ఇన్‌చార్జీ, డా.డి లక్ష్మీకాంతన్, జాతీయ హక్కుల సంస్థ అధ్యక్షుడు డా.ఎం కదిర్వేల్ తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్శిటి నిధులను కొల్లగొడుతున్న అవినీతి రిజిస్ట్రార్‌ను తొలగించాలి

**– ఖాళీ అవుతున్న వర్శిటి ఖజానను కాపాడుకునేందుకే బిక్షాటన**

**– ఏఐఎస్ఎఫ్, ఏఐఎస్ఏ, పీడిఎస్‌యు ఆర్‌పీఎస్ఎఫ్ నాయకులు డిమాండ్**




**కర్నూలు విద్య, మార్చి 9, ప్రభాతవార్త:** రాయలసీమ యూనివర్శిటి ఖజానాను కొల్లగొడుతున్న రిజిస్ట్రార్‌న తక్షణమే తొలగించాలని ఏఐఎస్ఏ రాష్ట్ర కార్యదర్శి ఎస్ నాగార్జున, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ శరత్‌కుమార్, పీడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు రమణ, ఆర్పీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగరాజులు డిమాండ్ చేశారు. సోమవారం యూనివర్శిటిలో మా వర్శిటి అకౌంట్‌లలో ఉన్న ఖజానాను కాపాడాలంటూ ఖజానాకు కన్నం వేసిన రిజిస్ట్రార్‌ను తొలగించాలని వినూత్నంగా బిక్షాటన నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమ యూనివర్శిటి నిత్య దోపిడికి నిలయంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిపాలన పేరుతో వర్శిటికి వచ్చే అధికారులందరు పెద్ద ఎత్తున దోపికి తెరలేపి వర్శిటి నిధులను దండుకొని వెళ్తున్నారని అరోపించారు. ప్రస్తుతమున్న రిజిస్ట్రార్ యూనివర్శిటి అభివృద్ధి కొరకు ప్రభుత్వాలు కేటాయించిన నిధులను సొంత ఖాతాలకు మల్లించుకొని విద్యార్థులను, ప్రభుత్వాలను, యూనివర్శిటిని మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికే యూనివర్శిటి యొక్క పరువు ప్రతిష్టను ప్రైవేట్ అనుబంధ కళాశాలల యజమాన్యాల అడుగులకు మడుగులు ఒత్తుతు టెండర్ల కేటాయింపుల్లో రిజిస్ట్రార్ కమిటీ సభ్యులను మచ్చిక చేసుకొని ముడుపులు ఇచ్చేవారికి కాంట్రాక్టులు ఇస్తున్నారన్నారు. రిజిస్ట్రార్ శైలి పలుమార్లు వీసీకి విన్నవించినా ఫలితం శూన్యమన్నారు. ఉన్నత విద్యామండలి తక్షణమే రిజిస్ట్రార్ తొలగించాలని లేనిపక్షంలో ఉద్యమాలు కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు హరిష్, రాజు, ఏఐఎస్ఏ నాయకులు రాము, ఆర్పీఎస్ఎఫ్ నాయకులు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్



**కర్నూలు విద్య, మార్చి 9, ప్రభాతవార్త:** క్లస్టర్ విశ్వవిద్యాలయ పరిధిలోని కెవిఆర్ ప్రభుత్వ మహిళా కళాశాలలో రసాయనరంగంలో నూతన పరిశోధన పురోగతులు అనే అంశంపై భారత ప్రభుత్వ బయో టెక్నాలజీ విభాగం (డిబిటి) స్టార్ కళాశాల పథకం ఆధ్వర్యంలో రసాయన శాస్త్రవిభాగం నిర్వహిస్తున్న ఐదురోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌డిపి) ఘనంగా ప్రారంభమైంది, పర్యావరణ సుస్థిరత కోసం సైద్ధాంతిక రసాయనశాస్త్రం, పారిశ్రామిక అనువర్తనాల మధ్య అంతరాన్ని తగ్గించడమే లక్ష్యంగా జరుగుతున్న ఈ సదస్సుకు వివిధ కళాశాలల సైన్సు, ఫార్మసీ అధ్యాపకులు హాజరయ్యారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఐఐఐటిడిఎం కర్నూలు అసోసియేట్ ప్రొఫెసర్ డా.అమర్నాద్‌రెడ్డి హైడ్రోజన్ ఇంధన ఉత్పత్తి, నిల్వ మరియు వినియోగం అనే అంశంపై ప్రసంగిస్తు దేశ ఇంధన స్వయం సంమృద్ధికి గ్రీన్ హైడ్రోజన్ అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.జివి రంగారెడ్డి, కన్వీనర్ డా.జె కల్పన ఇతర అధ్యాపక బృందం పాల్గొని అధునిక రసాయశాస్త్ర పద్ధతులను విద్యాప్రణాళికలో చేర్చి పరిశోధనాత్మక బోధనను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.

## సిఎం సభకు తరలివెళ్లిన రైతులు, టీడీపీ శ్రేణులు

**బేతంచెర్ల, మార్చి 9, ప్రభాతవార్త:** డోన్ మండలం కొత్తబరుజు గ్రామంలో జరిగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గ్రామ సభకు మండలం నుండి రైతులు, టీడీపీ శ్రేణులు సోమవారం అధిక సంఖ్యలో తరలివెళ్లారు. మండల కన్వీనర్ యల్ల నాగయ్య, ఇతర నాయకుల ఆధ్వర్యంలో అయా గ్రామాల నాయకులు కార్యకర్తలు వాహనాల్లో సభాస్థలికి తరలివెళ్లడం జరిగింది.

## నేడు ఆర్ బుక్కాపురంలో పెద్దమ్మ జాతర

**బేతంచెర్ల, మార్చి 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్ బుక్కాపురంలో గ్రామదేవత పెద్దమ్మ దేవర జరగనున్నట్లు గ్రామపెద్దలు, దేవర నిర్వాహకులు తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం అమ్మవారికి ప్రత్యేక నైవేద్యం తెల్లవారితే బుధవారం అనగా 11న తెల్లవారుజామున 2.30 గంటల నుండి 4 గంటల వరకు బలిహరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. బుధవారం ఉదయం 7 గంటల నుండి అమ్మవారికి భక్తులు బోనాల సమర్పణ తదితర కార్యక్రమాలుంటాయని వారు తెలిపారు. ఈదేవరకు పలువురు ఉన్నతాధికారులు, రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నట్లు తెలిపారు.

## శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం



**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి 9, ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం షష్టిని పురస్కరించుకోని దేవస్థానం సోమవారంనాడు ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి(కుమారస్వామి)వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం,షష్టి తిధి రోజులలో శ్రీసు బ్రహ్మణ్యస్వామివారికి ఈ విశేష అభిషేకం మరియు పూజదికాలు దేవస్థానం సేవగా(సర్కారిసేవగా) నిర్వహించ బడుతున్నాయి. కుమారస్వామివారికి పూజల జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉధ్యోగ, వ్యాపార, వ్యవహారాలలో అటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహఫీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లబిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,పాడి సమృద్ధిగా ఉండాలని,జనులకు ఆయురారోగ్యాలు కలగాలని,వాహన ప్రమాదాలు మొదలైనవి జరుగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలతో,పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ముఖ్యంగా వివిధ పళ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

# బాల్యంలో పసుపుతాడు.. బ్రతుకంతా ఉరితాడు..!



**హొళగుంద, మార్చి 09, ప్రభాతవార్త;** బాల్యంలో పసుపుతాడు... బ్రతుకంతా ఉరితాడు అవుతుందని హొళగుంద ఎంపీడీఓ విజయలలిత పేర్కొన్నారు. ఎంవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సబరాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ విజయలలిత మాట్లాడుతూ నేడు ఎంవీ ఫౌండేషనన్ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం జరుపుకోవడం సంతోషగా ఉందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నప్పటికీ సమాజంలో సమానత్వం సాధించలేక పోతున్నామని, దీనికి ప్రధాన కారణం జెండార్ అసమానతలేనని తెలిపారు. ముఖ్యంగా మహిళలు విద్య, రాజకీయ రంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం మన ఇల్లల్లో ఆడ, మగ పిల్లలందరికీ అన్ని రకాల ఇంటి పనులు తెలియాల్సి ఉందని, సమానత్వం అవగాహన ఇంటి నుంచే ప్రారంభమవ్వాలన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ సుధారాణి మాట్లాడుతూ ఆడ పిల్లలకు చిన్న తనంలో పెళ్లిళ్ల చేస్తే గ్రామ పంచాయతీ చర్యలు తీసుకుంటుందన్నారు. బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఒడల స్థాయిలో పనిచేస్తున్న వివిధ శాఖల్లో ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి ఎంవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ, ఎంఈఓ, జెడ్పీటీసీ, ఎంపీపీ, బీజేపీ మండల అధ్యక్షురాలు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌కు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంవీ ఫౌండేషన్ మండల కో ఆర్డినేటర్ సేవానాయక్, ఉపాధ్యాయురాళ్లు, ఐకేపీ సిబ్బంది రాధమ్మ, మహిళా సంఘాలు, ఎంవీ ఫౌండేషన్ క్లస్టంర ఆర్గనైజేషన్ మల్లేశ్వరి, మౌలాసాబ్, విజయ్, భారతి, మహిళలు పాల్గొన్నారు.

## గోనెగండ్లను చేరిన పదవ తరగతి పరీక్షా పత్రాలు



**గోనెగండ్ల, మార్చి 9, ప్రభాతవార్త :** ఈనెల 16 నుంచి పదవ తరగతి సబ్ 1 పరీక్షా పత్రాలు సోమవారం విద్యాశాఖ అధికారులకు చేరాయి. దీంతో పరీక్షా పత్రాలను గోనెగండ్ల పోలీస్ స్టేషన్ లో పోలీసులకు అప్పగించారు. వారు పరీక్షా పత్రాలను భద్రపరిచారు. గోనెగండ్ల మండలంలో పదవ తరగతి పరీక్షలకు 706 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. గోనెగండ్ల మండలంలో మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బస్టాండ్ స్కూల్‌లలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంఈవో రామాంజినేయులు, నీలకంఠ తెలిపారు,

## శ్రీ శారద విద్యానికేతన్ పాఠశాలలో సైన్స్ ఎక్స్పో



**వెల్దుర్తి, మార్చి 9, ప్రభాతవార్త :** స్థానిక శ్రీ శారద విద్యానికేతన్ పాఠశాలలో సోమవారం సైన్స్ ఎక్స్పో కార్యక్రమం పాఠశాల కరస్పాండెంట్ కాత్యాయిని, జల ప్రతాప్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెదేపా సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీ ఈ. యల్. సంజన్నగౌడ్, మాజీ ఎంపీపీ ఎల్ ఈ జ్ఞానేశ్వర్ గౌడ్, ఎంఈఓ1ఇందిర ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులు చేసిన ప్రదర్శనలను వీక్షించారు. బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు టి.ఇ. బలరాంగౌడ్, విద్యానికేతన్ హెచ్‌ఎం జి హరినాథ్, ఆర్యవైశ్యులు ఒంగోలు సాయి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సంగీతం.. క్రీడల మిశ్రమ స్థాయి పెంచేందుకే..

**కర్నూలు, మార్చి 9, ప్రభాతవార్త :** ఉత్తమమైన సంగీతంతో పాటుగా క్రీడల మధురానుభూతి రెండింటి మిశ్రమాన్ని ఒకే లీనమయ్యే అను భవం లోకి స్థాయిని పెంచేందుకు రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ ఎంత గానో ఉపకరిస్తుందని సంగీత ప్రియులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇటీవల వైజాగ్ లోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నందు " లివింగ్ ఇట్ లార్జ్" సిద్ధాంతం సంబరం చేస్తూ తమ బూమ్ బాక్సు 4వ ఎడిషన్స్ ఘన విజయం సాధించిందని డీజే సాహిల్ గులాటి పేర్కొన్నారు. కేవలం సంగీతానికి పరిమితం కాకుండా క్రీడల దశలతో పోరాడిన అభిమాని మధ్య ఆకర్షణీయమైన ముఖాముఖితో ప్రారంభం ఆకట్టుకుందని తెలిపారు. విలక్షణమైన పాప్ స్టైల్.. సమకాలీన బాలీవుడ్ హిట్స్ కోసం ప్రసిద్ధి చెందిన నిఖిత గాంధీ ఉత్సాహవంతమైన పునరుత్తేజం కలిగించే బావోద్వేగాలను కలిగించిందని అన్నారు. ప్రేక్షకుల హృదయాల్లో గుర్తుండి గుర్తుండి పోయే క్షణాలు సృష్టించిన శాశ్వత గీతాలను బాద్షా తన సిగ్నేచర్ అతిశయంతో ఆలపించినట్లు చెప్పారు. ఇదొక సంగీత ఉత్సవం కంటే అధికంగా అభివృద్ధి చెందిన బూమ్ బాక్స్ అని ఫెర్నార్డ్ రికార్డ్ ఇండియా చీఫ్ మార్కెటింగ్ అధికారి దేబా శ్రీ గుప్తా అన్నారు. టియర్1 నగరాల్లో మాత్రమే కాకుండా టియర్2 నగరాల్లోనూ అదే అభిరుచి.. సంగీతంపై ప్రేమ తో హాజరు కావడం అద్భుతంగా ఉందని పలువురు సంగీత ప్రియులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. ధ్వని దృశ్యం కలిసినదే ఈ బాక్స్ అన్నారు. ఇక్కడి అభి మానులతో కలుసుకున్నందుకు తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిం దని..అందుకు నేను కృతజ్ఞుడునని వారు పేర్కొన్నారు. సంగీతం క్రీడల మధ్య ఉన్న అడ్డంకిని తొలగిం చడం అన్నది శక్తివంతమైన చర్య అని, సీజన్ 4 లో వేదిక పైకి ప్రత్యక్షంగా క్రీడ ముఖాము ఖిని తీసుకురావడం ఉత్తేజిత భరితంగా ఉందన్నారు. ఈ నెల 28న మొహాలి చేరుకుంటుందని వారు స్పష్టం చేశారు.

## వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో 5గురికి గాయాలు



**వెల్దుర్తి, మార్చి 9, ప్రభాతవార్త :** స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి 44 పై సోమవారం వేరువేరు ప్రాంతాల్లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదు మంది గాయపడ్డారు. ప్యాపిలి మండలం నల్ల మేకల పల్లి నుంచి అనారోగ్యానికి గురైన హాజీపీరాను ఆటోలో కర్నూల్ తీసుకొని వెళుతుండగా భీమలింగేశ్వరస్వామి ఆలయం సమీపంలో మల్లేపల్లి బస్ స్టాప్ వైపు నుంచి జాతీయ రహదారిపైకి ద్విచక్రవాహనం లో మల్లేపల్లి గోపాల్, లద్దగిరి రమేష్ అనే ఇద్దరు వస్తున్నారు. వీరి మోటార్ బైక్ నీ ఆ ఆటో ఢీకొంది. దీంతో బైక్ పై ఉన్న ఇద్దరికీ తీవ్ర రక్తగాయాలు అయ్యాయి. ఆటోలో ఉన్న హాజీపీరా తలకు గాయాలయ్యాయి. గాయపడ్డ ముగ్గురిని హైవే పోలీసులు, 108 అంబులెన్సులో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అదే విధంగా వెల్దుర్తికి చెందిన సురేష్ తన ఆటోలో బొమ్మిరెడ్డి పల్లెకు ప్రయాణికులను ఎక్కించుకొని వదిలి తిరిగి వెల్దుర్తి కి బయలుదేరాడు. బస్ స్టాప్ లో ఉన్న భార్యాభర్తలను వెల్దుర్తికి వస్తారంటే ఎక్కించుకున్నాడు. అయితే ఆమెజాన్ సమీపంలో ఆ ఆటోను గుర్తు తెలియని వాహనం ఢీ కొంది. దీంతో ఆటో కింద పడి ఆటో డ్రైవర్ సురేష్, భర్త జయన్న గాయపడ్డాడు. వీరిని హైవే పోలీసులు హైవే అంబులెన్సులో కర్నూలు కు తరలించారు. ఈ ప్రమాదాలపై వెల్దుర్తి ఎస్సై నరేష్ విచారణ చేపట్టారు.

## ప్రముఖ సంఘ సేవకర్త వంకదారు శ్రీనాథ్‌గుప్తకు క్రాంతి పురస్కార్ అవార్డు ప్రదానం



**ఆదోనిలీగల్, మార్చి 09, ప్రభాతవార్త;** ఆదోని పట్టణానికి చెందిన ప్రముఖ సంఘ సేవాకర్త వంకదారు శ్రీనాథ్‌గుప్తకు హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం (డీఎల్‌సీ) వారిచే క్రాంతి పురస్కార్ అవార్డును ప్రదానం చేశారు. తెలంగాణ ప్రభుత్వం (భాష మరియు సాంస్కృతిక శాఖ) మరియు మక్ష్ గ్లోబల్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన మహిళా దినోత్వసం, ఉగాది పురస్కారల అవార్డుల సంబరాలు కార్యక్రమంలో ప్రతిష్టాత్మకమైన క్రాంతి పురస్కార్ అవార్డును ప్రదానం చేశారని అధికార ప్రతినిధులు తలెఇపారు. గత మూడు సంవత్సరాలుగా ఉచిత కంటి ఆపరేషన్‌ల క్యాంపులు, డెంటల్ ఆపరేషన్ల క్యాంపులు, ఆయుర్వేదిక్ స్వస్థత క్యాంపులు, ఉచిత ఫర్టిలిటీ క్యాంపులు, ఇలా ఎన్నో ఉచిత మెడికల్ క్యాంపులు కాకుబాళ్ నాగేష్ తదితర మొదలగు దాతల సౌజన్య సాయంతో అవోపా, వామ్, వాసవీ క్లబ్, ఐఐఎఫ్, ఐవీఎఫ్, వికాస తరంగిణి మొదలగు సంస్థల ద్వారా నిర్వహించినందుకు ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు అధికార వర్గాలు తెలిపారు. ఈ అవార్డు కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క, తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ డాక్టర్ అద్దంకి దయాకర్, తెలంగాణ రాష్ట్ర లైబ్రరీ కార్పొరేషన్ డైరెక్టర్ అన్నపూర్ణ, తెలంగాణ రాష్ట్ర చిల్డ్రన్స్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ డైరెక్టర్ సరిత గోగుల, టీఎన్‌సీసీ ప్రెసిడెంట్ భవాని, టీవీ మరియు సినీ యాక్టర్లు సంధ్యారాణి, మహతి, సిరి రావుల ఆచారి, లావణ్య తదితర ప్రముఖులు హాజరై అవార్డులుప్రపదానం చేశారు.

## ఆపద్బాంధవుడిగా ఆదుకున్న ఎమ్మెల్యే బుడ్డా

: మైనార్టీ కుటుంబానికి కూటమి భరోసా

: పేద ప్రజల మనోధైర్యాన్ని నింపుతున్న ప్రజా అధినేతనకు ప్రత్యేక అభినందనలు



**ఆత్మకూరు, మార్చి 9, ప్రభాతవార్త :** ఆత్మకూరు మున్సిపాలిటీ కొత్తపేట కాలానికి చెందిన షేక్ జాబివుల్లా అబ్దుల్ ఖాదర్ గత కొంత కాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారు. ఆపరేషన్ అనివార్యం కావడంతో ఇప్పటికే ఆర్థిక పరిస్థితి అనుకూలించక ఇబ్బంది పడుతున్న ఆ కుటుంబానికి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అండగా నిలిచారు. వారి దీన స్థితిని అర్థం చేసుకొని తక్షణం స్పందించిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి హైదరాబాద్ లోని ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో ఆపరేషన్ కోసం ఎల్ ఓ సి కోసం లేటర్ ఇచ్చి ఆపరేషన్ కు అవసరమైన రూ. రూ.1,88,483/ లక్షల ను ప్రభుత్వం తరపున మంజూరు చేయించారు. ఈ మేరకు వారి కుటుంబ సభ్యులకు శ్రీశైలం నియోజకవర్గ టిడిపి నాయకులు యుగంధర్ రెడ్డి ఎల్ ఓ సి లేటర్ ను అందజేశారు. తమ ఆవేదనను అర్థం చేసుకొని ఆపరేషన్ కోసం ఎల్ ఓ సి మంజూరు చేసిన సీఎం నారా చంద్రబాబు నాయుడు గారికి, మంజూరు చేయించి ఆదుకున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి కి షేక్ జాబివుల్లా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పంట పొలాల పరిశీలన



**కర్నూలు అర్బన్, మార్చి 9, ప్రభాతవార్త :** కర్నూలు పట్టణంలోని భూపాల్ నగర్ మిలిటరీ కాలనీ, నందనపల్లె గ్రామాలలో ఉన్న పంట పొలాలను సి క్యాంపు రైతు బజార్ ఎస్టేట్ అధికారి కళ్యాణి మరియు హార్టికల్చర్ కన్సల్టెంట్ శివకుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు సాగు చేస్తున్న టమోటా, వంకాయ, బొప్పాయి, మునగతో పాటు పూల తోటలను కూడా అధికారులు పరిశీలించారు. అలాగే క్యాబేజీ, ముల్లంగి వంటి కూరగాయ పంటల స్థితిగతులను తెలుసుకున్నారు. పంటల పెరుగుదల, దిగుబడి పరిస్థితులు మరియు సాగులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. పంటలను శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేస్తే మంచి దిగుబడి సాధించవచ్చని అధికారులు రైతులకు సూచించారు.

## జెడ్పీ బాలికల పాఠశాల విద్యార్థినులకు నేషనల్ మీన్ మెరిట్ స్కాలర్‌షిప్



**బనగానపల్లె, మార్చి 9, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన 8 మంది విద్యార్థినులు నేషనల్ మీన్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికయ్యారు. ఈ విషయం పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. ఇటీవల నిర్వహించిన నేషనల్ మీన్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షల్లో నంద్యాల జిల్లాలో ఒకే పాఠశాల నుంచి అత్యధికంగా 8 మంది విద్యార్థినులు ఎంపిక కావడం విశేషంగా నిలిచింది. బనగానపల్లె పట్టణంలోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఈ ప్రతిష్టాత్మక స్కాలర్‌షిప్ సాధించడం పాఠశాలకు గర్వకారణమని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థినులను ప్రధానోపాధ్యాయులు ప్రసాదరావు, ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయినులు అభినందించి వారి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, లక్ష్మణమూర్తి, రామ్మోహన్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయినులు నీలిమ, ఫిర్దోష్, వరలక్ష్మి, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

## సుస్థిర పత్తి సాగుపై అవగాహన కార్యక్రమం



**దేవనకొండ, మార్చి 09, ప్రభాతవార్త;** రైతులు పత్తి సాగులో రాణించాలని మారి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మురళి, దేవనకొండ ఏఓ ఉషారాణి పేర్కొన్నారు. మండలకేంద్రమైన దేవనకొండలోని రైతు సేవా కేంద్రంలో సుస్థిర పత్తి సాగుపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మారి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మురళి, ఏఓ ఉషారాణి మాట్లాడుతూ మారి సంస్థ ఆధ్వర్యంలో సుస్థిర పత్తి సాగు గురించి రైతు సేవా కేంద్రం సిబ్బందికి, డీలర్లకు అవగాహన కల్పించామన్నారు. రైతులకు ప్రయోజనం చేకూరేలా వివిధ కార్యక్రమాలు, రైతు శిక్షణా కార్యక్రమాలు, అవగాహన ప్రచారాలు, ప్రదర్శన ప్లాట్లు, పొలాల్లో నీటి కుంటలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచేందుకు సుస్థిరత జీవనోపాధి కార్యక్రమాలు కూడా అమలు చేస్తున్నామని వివరించారు. అలాగే రైతులకు ఉపయోగపడే విధంగా రూపొందించిన యాక్షన్ ప్లాన్‌ను జిగీషా వివరించారు. ఎరువులు, పురుగు మందులను విచక్షణారహితంగా వాడకుండా సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపి భూసారాన్ని పెంచే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. పాత వంగడాలకు స్వస్తి పలికి అధిక దిగుబడిని ఇచ్చే నూతన వంగడాల వైపు మొగ్గు చూపాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ వ్యవసాయశాఖ టెక్నికల్ అధికారిణి మునెమ్మ, వెల్దుర్తి ఏఓ అక్బర్‌బాషా, దేవనకొండ, ఆస్పరి మండలాల వీఏఏలు, డీలర్లు, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామస్థాయిలో జనసేన పార్టీని బలోపేతం చేద్దాం..



**గడివేముల, మార్చి 09, ప్రభాతవార్త;** గ్రామస్థాయిలో జనసేన పార్టీని బలోపేతం చేద్దామని జనసేన పార్టీ మండల నాయకుడు ధరణి చంద్రమోహన్ పేర్కొన్నారు. సోమవారం మండలకేంద్రమైన గడివేములలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల నాయకుడు ధరణి చంద్రమోహన్ పాల్గొని మాట్లాడారు. పార్టీ బలోపేతానికి సభ్యత్వ నమోదు ఎంతో ముఖ్యమని, ప్రతి జన సైనికుడు తప్పకుండా సభ్యత్వం తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలను గ్రామ గ్రామానికి తీసుకెళ్లాలంటే ప్రతి కార్యకర్త చురుగ్గా ముందుకు రావాలన్నారు. సభ్యత్వం ఉన్న వారికే పార్టీలో గుర్తింపు ఉంటుందన్నారు. భవిష్యత్‌లో వచ్చే బాధ్యతలు లభిస్తాయని ఆయన స్పష్టం చేశారు. రేపటితో జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం ముగియనున్న నేపథ్యంలో ఇంకా సభ్యత్వం రెన్యూవల్ చేయించుకోవాల్సిన వారు అలాగే కొత్తగా జనసేన ఉద్యమి సభ్యత్వం నమోదు చేసుకోవాలనుకునే వారు వెంటనే నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సుర నాగేశ్వరరెడ్డి, వెంకటేష్, ఫరూక్, రవి, జనసేన పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జనసేన సభ్యత్వ నమోదుకి పాణ్యం నియోజకవర్గంలో 7386002002 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

## పాదయాత్ర భక్తుల దాహార్తిని తీరుస్తున్న మనోజ్‌గౌడ్



**దేవనకొండ, మార్చి 09, ప్రభాతవార్త;** మండలంలోని ఈదులదేవరబండ గ్రామానికి చెందిన లక్ష్మన్నస్వామిగౌడ్ మనవడు మనోజ్‌గౌడ్ కర్ణాటక రాష్ట్రం నుంచి పాదయాత్రగా శ్రీశైలానికి వెళ్లే భక్తులకు ఈదుల దేవరబండ గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద మంచినీటి ప్యాకెట్లను అందిస్తున్నాడు. కర్ణాటక భక్తుల దాహార్తిని తీరుస్తున్నాడు. ఈ సందర్భంగా సోమవారం మనోజ్‌గౌడ్ మాట్లాడుతూ ప్రతిఏటా పాదయాత్రగా శ్రీశైలానికి వెళ్లే భక్తులకు తనవంతుగా సహకారం అందిస్తానని చెప్పారు. ముమ్మందు అన్నదానం కార్యక్రమం చేపట్టేందుకు కృషి చేస్తానని తెలిపాడు. మనోజ్‌గౌడ్ సేవలను స్థానికులు, కర్ణాటక భక్తులు ప్రశంసిస్తున్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలో గర్భవతుల అవస్థలు



**నందికొట్కూరు, మార్చి 9, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో ప్రతి నెల 9వ తేదీన వివిధ రకాల పరీక్షల నిమిత్తం వచ్చే గర్భవతుల అవస్థలు చాల ధుర్భరంగా ఉన్నాయని, గర్భవతులు కూర్చోనేందుకు కుర్చీలు లేక గంటల తరబడి కింద కూర్చోవలసి వుందని, భారులు తీరి నిలబడవలసి వస్తున్నదని సిపిఎం పార్టీ నాయకులు పక్కీర్‌సాహెబ , సోషెల్ వర్కర్ శోభారాణి ఆరోపించారు. ప్రతి నెల భారీ ఎత్తున నియోజకవర్గ స్థాయి నుండి గర్భవతులు ఇక్కడికి వస్తారని ఒక్కరే డాక్టర్ ఉండడం వలన పరీక్షలు చేసేందుకు చాలా సమయం పడుతుండడంతో ఎలాంటి వసతులు, తాగే నీరు కూడా ఏర్పాటు చేయడంలో వైద్యశాల అధికారులు పూర్తిగా విఫలమయ్యారని కావున ఇప్పటికైన సంభందిత జిల్లా ఉన్నతాధికారులు గర్భవతులకు అన్ని వసతులు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని వారు తెలిపారు.

## 125 రోజులకు పెరిగిన పని దినాలు



**తుగ్గలి, మార్చి 9, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం నూతన నిభందనల ప్రకారం ప్రవేశపెట్టిన విబీజీ రాంజీ పతకంలో బాగంగా ఉపాధి హామీ పని దినాలను 100 రోజుల నుండి 125 రోజులకు పెంచడం జరిగిందని ఏపిఓ రామకృష్ణ తెలిపారు. మండల కేంద్రమైన తుగ్గలి లోని ఉపాధి హామీ కార్యాలయంలో ఉపాధి సిబ్బంది, కూలీలకు, పాత్రికేయులకు, విబిజీ రామ్ జీ పతకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భగా ఏపిఓ రామకృష్ణ. ఈసీ రాజశేఖర్ పాల్గొని పథకం యొక్క ముఖ్య అంశాలను వివరించారు. వికసిత్ గ్రామ పంచాయితీ ప్రణాళికలో భాగంగా ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించి పారదర్శకంగా పనులు చేపట్టడం జరుగుతుందని, అర్హులైన వారికి నిరుద్యోగ భృతి కల్పించేలా చర్యలు కల్పించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. ఆలస్యమైతే నిభందనల ప్రకారం పరిహారం చెల్లిస్తామని వారు స్పష్టం చేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పథకాల అమలును మరింత శక్తివంతం చేస్తామన్నారు. కూలీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధి హామీ సిబ్బంది,, కూలీలు, పాత్రకేయులు పాల్గొన్నారు.

## గ్రామాలలో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వండి



**ఆస్పరి, మార్చి 9., ప్రభాతవార్త:** మండల పరిదిలోని ఏ గ్రామంలోనైనా ఈ వేసవి కాలంలో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సి.ఐ.గంగాదర్ తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతు వివిద గ్రామాలో చైన్ స్నాచింగ్. ఇళ్లలో దొంగతనాలు ఎక్కువం జరిగే అవకాశాలు ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆయన తెలిపారు. సాయంత్రం రాత్రి సమయాలలో మహిళలను టార్గెట్ చేస్తూ బైక్‌లపై వచ్చి బంగారు గొలుసులు లాకెళ్లే ఘటనలు చాల ప్రాంతాల్లో జరుగుతున్నాయని జాగ్రత్తగా ఉండాలన్నారు. గ్రామాలలో ఎక్కడైన చట్ట వ్యతిరేక కార్యాకలాపాలకు పాల్పడే వారిని, పేకాటరాయుళ్ల గురించి తెలిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని వారి పేర్లను గోప్యంగా పెటడుతామని సి.ఐ.తెలిపారు. ఆస్పరి ఎస్సై పోన్ నెంబర్ 9121101159 కు సమాచారం ఇవ్వాలని సి.ఐ. తెలిపారు.

## బిజెపి ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి



**ఆస్పరి, మార్చి 9, ప్రబాతవార్త:** కేంద్ర ప్రబుత్వం పెంచిన గ్యాస్ దరలను వెంటనే తగ్గించాలని సిపిఎం పార్టీ మండల పరిదిలోని కైరుప్పల గ్రామంలో ఖాళీ సిలెండర్లతో సిపిఎం నాయకులు నిరసన ర్యాలీ చేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బాలకృష్ణ మాట్లాడుతు అమెరికా ప్రోత్సాహంతో జరుగుతున్న యుద్దాల వల్ల భారీగా పెరిగిన గ్యాస్ ధరలను తగ్గించాలని ఆయన డిమాండ చేశారు. యుద్దం నెపంతో వంట గ్యాస్ సిలెండర్ రూ.60లు, కమర్షియల్ రూ.114 పెంచడం దారుణమని వెంటనే తగ్గించాలని లేని పక్షంలో వినియోగదారులతో కలిసి సిపిఎం పార్టీ ఆందోళన కార్యక్రమాలు చేపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వీరభద్ర, రవి, రంగన్న, బల్ల వీరేష్, రాజు, శ్రీను, కాశన్న తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగానికి హానికరమైన వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలి



**ఆలూరు, మార్చి 9, ప్రబాతవార్త:** రైతాంగానికి హానికరమైన భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని ఏపి రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్తానిక పోస్టాఫీసు వద్ద రైతు సంఘం మండల కార్యదర్శి ఈరన్న ఆధ్వర్యంలో ధర్నా చేసి పోస్టుమాస్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి హనుమంతు మాట్లాడుతు ఇటీవల కాలంలో అమెరికా భారత్ వ్యవసాయ వాణిజ్య ఒప్పందాలు జరిగాయని ఈ ఒప్పందాల ప్రకారం అమెరికాకు మంచి లాభదాయకమని, అమెరికా నుండి మన దేవానికి దిగుమతి అయ్యే పారిశ్రామిక వ్యవయసాయ వస్తువులపై సుంకాల పూర్తిగా రద్దు చేవారని ఏటా లక్షల కోట్లు విలువైన వస్తువులు ఆహార పదార్థాలు దిగుమతి అవుతాయని, గోదుమలు, మొక్కజొన్న, పత్తి, సోయబీన్, పండ్లు, కూరగాయలు పాల ఉత్పత్తులు ఎటువంటి సుంకాలు లేకుండా దిగుమతి అవుతాయని దీని వల్ల మన రైతాంగం పండించిన పంటలకు ధరలు పూర్తిగా పడిపోయి రైతులు దివాల దీసే పరిస్థితి ఏర్పడుతుందని కావున ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పరమేష్‌రెడ్డి, రామాంజనేయులు, విటల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ కలాశాలలో చేరేందుకు దరఖాస్తులు ఆహ్మానం



**పత్తికొండ, మార్చి 9, ప్రబాతవార్త:** పాలిటెక్నిక్ కళాశాలలో 2026-2027 సంత్సరంలో చేరేందుకు ఈ నెల 4వ తేదీ నుండి 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని జిల్లా కో-ఆర్డినేటర్ ప్రిన్సిపాల్ చిన్నపురెడ్డి తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో కూడా పత్తికొండ, ఆదోని, ఎమ్మిగనూరు, మంత్రాలయం పట్టణాలలో ఏర్పాటు చేస్తామని ఆన్‌లైన్ ద్వారా కూడా కేంద్రాలను ఎంపిక చేసుకోవచ్చుని ప్రబుత్వ ఆదేశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. పేద మధ్య తరగతి విద్యార్థినీ విద్యార్థులు ఎంట్రెన్స పరీక్షలో ఫలితాలు వచ్చిన వారే కళాశాలలో చేరేందుకు అర్హత ఉంటుందని ఆయన తెలిపారు.

## కస్తూర్బా పాఠశాలలో అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం



**గడివేముల, మార్చి 09, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం మరియు కళాశాలలో 6వ తరగతి, ఇంటర్ మొదటి సవవత్సరం ఎంపీసీ (ఇంగ్లీష్ మీడియం) గ్రూప్‌లో చేరేందుకు అడ్మిషన్ల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సోమవారం తెలిపారు. ఈనెల 12వ తేదీ నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు విద్యార్థినీలకు అవకాశం ఉందన్నారు. హెచ్‌టీటీపీఎస్ః // ఏపీకేజీబీవీ డాట్ ఏపీసీఎఫ్ఎస్ఎస్ డాట్ ఇన్/ అనే వెబ్ సైట్‌ను సందర్శించి వివరాలను నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు దగ్గరలోని నెట్ సెంటర్ లేదా, కేజీబీవీ పాఠశాలను సంప్రదించాలని సూచించారు.

## రామాలయం నూతన ధ్వజస్తంభం నిర్మాణానికి విరాళాలు



**వెల్దుర్తి, మార్చి 9, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం సూదేపల్లి గ్రామంలోని శ్రీ రామాలయం నూతన ధ్వజ స్తంభం నిర్మాణం కి వైద్యం కుశాంక్ ఆర్య వర్ధన్ తల్లి తండ్రులు వైద్యం హరినాథ్, రేవతి దంపతులు ఇరవై ఐదు వేల రూపాయలు, మరెడ్డి ప్రతాపరెడ్డి కుమారుడుశ్రీనివాస్ రెడ్డి ఇరవై ఐదు వేల రూపాయలు, ప్రభాకరరెడ్డి ఇరవై వేలు, కే.జయరాముడు ముప్పై వేలు, రామి రెడ్డి పదివేల రూపాయలు విరాళం శ్రీరామలయ కమిటీ వారికి అందజేశారు.

# అంతా వారిష్టం.. అక్రమంగా మట్టి తరలింపు

**మహానంది, మార్చి 9, ప్రభతవార్తః**
మహానంది మండల పరిధిలోని గిద్దలూరు నంద్యాల జాతీయ రహదారిపై పట్టపగలు టిప్పర్ల ద్వారా గ్రావెల్ మట్టిని వెంచర్లకు తరలిస్తున్నా అధికారులు పట్టిపట్టనట్లు వ్యవహరించడం పలు ఆరోపణలకు తావిస్తుంది. ఎంతో రద్దీగా ఉండే రహదారిపై వేగంగా రవాణా చేస్తుండడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నట్లు స్థానికులు వాపోతున్నారు. ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని ప్రజలు తెలుపుతునా న్నరు. అ క్రమంగా తరలిస్తున్న మట్టిని అడ్డుకోవాల్సి న అధికారులు కనీసం అటువైపు కన్నెతిచూడకపోవడం వారి మరింత రెచ్చిపోతునా న్నరని విమర్శలున్నాయి. శిరివెళ్ల మండల పరిధిలోని వజ్రాల వంక వాగు, అంకిరెడ్డి చెరువుసమీపంలో జేసిబి మిషన్‌తో మట్టిని తవ్వి మహానందిలోని వెంచర్లకు తరలించడం ద్వారా రహదారిలో రాత్రి ఎక్కడ చూసినా మట్టిటిప్పర్లతో రహదారి రద్దీగా దర్శనం ఇస్తున్నాయి. ప్రతినిత్యం రోడ్డుపై మట్టి పెద్దలు పడిపోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురయ్యేఅవకాశాలున్నాయని



వాహనదారులు తెలిపారు. టిప్పర్ల ద్వారా ఎర్రమట్టిని సుమారు 100 టిప్పుల వరకు రవాణా చేస్తున్నా ఏ అధికారికి కనిపించకపోవడం పలు అనుమానాలకు, ఆరోపణలకు తావిస్తుంది. నిత్యం రద్దీ ప్రాంతం కావడంతో వాహనాలు అతివేగంగా మట్టిని తీసుకెళ్తున్న సమయంలో ఏమైనా ప్రమాదం జరిగితే ఏవరు బాద్యత వహిస్తారని గ్రామస్థులు వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. మట్టిని అక్రమంగా తరలించే అక్రమాలకుపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. తహశీల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న వెంచర్‌కు భారీ వాహనాలతో అక్రమంగా మట్టిని తరలిస్తున్నా ఇక్కడికి రెవిన్యూ అదికారులకు కనిపించకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మట్టితరలింపుకు భూగర్భశాఖ అనుమతి ఇచ్చిందోలేదో ఏవరికి తెలియదు. మండలంలో పలుచేస్తున్న అధికారులు మాత్రం చుస్తు మిన్నకుండిపోతున్నారు. అ క్రమంగా తరలిస్తున్న మట్టి రవాణాకు అడ్డుకట్ట పడుతుందో లేదో వేచిచూద్దాం.



# ఉగాది ఏర్పాట్లపై సమీక్షా సమావేశం

**శ్రీశైలం ప్రాజెక్టు మార్చి 9,ప్రభాతవార్త :**
శ్రీశైలం మహా పుణ్యక్షేత్రంలో మార్చి 16వ తేదీ నుండి 20వ తేదీ వరకు జరిగే ఉగాది మహోత్సవాల సందర్భంగా సోమవారం నాడు శ్రీశైలం దేవస్థానం ఈవో ఎం. శ్రీనివాసరావు పరిపాలన భవన సమావేశ మందిరంలో ఆయా విభాగాల యూనిట్ అధికారులతో , పర్యవేక్షకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ భక్తులు ముందస్తుగానే క్షేత్రాన్నికి విచ్చేస్తున్నారని భక్తులరద్దీని అనుసరించి దర్శనం ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా భక్తులు ఎలాంటి అసౌకర్యానికి లోనుకాకుండా ప్రశాంతంగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకునే విధంగా దర్శనం ఏర్పాట్లు ఉండాలన్నారు. ఉగాది మహోత్సవాలలో భక్తులందరికీ గతంలో వలనే శ్రీస్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పించడం జరిగిందన్నారు. భక్తుల సౌకర్యార్థమైన ఉత్సవాలకు ముందస్తుగా 10 రోజులపాటు విడతల వారిగా స్పర్శదర్శనం కల్పించడం జరుగుతోందన్నారు. ఈ నెల 6 నుంచి స్పర్శదర్శనం కల్పించబడుతోందన్నారు. 15వ తేదీ వరకు రోజుకు నాలుగు విడతలుగా స్పర్శదర్శనాన్ని కల్పించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా క్యూకాంప్లెక్సు విభాగం, ఆలయ విభాగం పరస్పర సమన్వయంతో భక్తులకు ఇబ్బందులు లేకుండా విడతలవారిగా స్పర్శదర్శనం, అలంకారదర్శనాన్ని కల్పించాలన్నారు. క్యూకాంప్లెక్సు, క్యూలైన్లలో వేచివుండే భక్తులకు నిరంతరం మంచినీరు, అల్పాహారాన్ని అందిస్తుండాలని అన్నప్రసాద వితరణ విభాగాన్ని ఆదేశించారు. సిబ్బంది అందరు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులను నిర్వర్తిస్తుండాలన్నారు. క్యూలైన్ల నిర్వహణలో పోలీసుశాఖ వారి పూర్తి సహాయ సహకారాలు పొందాలని ముఖ్య భద్రతా అధికారిని ఆదేశించారు. ఉత్సవాలకు కాలిబాట మార్గములో అనగా వెంకటాపురం, నాగలూటి, దామెర్లకుంట్ల, పెద్దచెరువు, మఠంబావి, భీమునికొలను, కైలాసద్వారం మీదుగా క్షేత్రానికి రావడం జరుగుతున్నదన్నారు. ఇప్పటికే పాదయాత్ర భక్తులు



శ్రీశైలక్షేత్రాన్ని చేరుకోవడం జరుగుతుందన్నారు. ఉత్సవాలలో క్షేత్రపరిధిలో కూడా పలుచోట్ల భక్తులు అన్నదానం చేస్తుంటారని, అన్నదాన బృందాలన్నింటికి దేవస్థానం తరుపున ఆయా ఏర్పాట్లను చేయాలని ఇంజనీరింగ్ మరియు అన్నప్రసాద వితరణ విభాగాలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఇఓ ఆర్. రమణమ్మ , ఏ ఈ ఓ లు హరిదాసు,వెంకటేశ్వరరావు, స్వాములు, శ్రీనివాసరెడ్డి, ప్రజా సంబంధాల అధికారి టి. శ్రీనివాసరావు, శ్రీశైల ప్రభ సంపాదకులు డాక్టర్ అనిల్ కుమార్, సిఎస్ఓ శ్రీనివాసులు, పర్యవేక్షకులు,తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ.

**: ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వర్ రెడ్డి.**



**ఎమ్మిగనూరు రూరల్ మార్చి 09 ప్రభాతవార్త :**
ఎమ్మిగనూరు పట్టణములో మునిసిపల్ కార్యాలయం నందు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు ఎం ఎల్ ఏ డాక్టర్ బివి జయనాగేశ్వర రెడ్డి చేతుల మీదుగా పంపిణి చేశారు.సోమవారం ఈ సందర్బంగా ఎం ఎల్ ఏ డాక్టర్ బివి జయనగేశ్వర రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయానిది చెక్కులు పట్టణానికి చెందిన మొత్తం 16 మంది కి గాను రూ.10,35,356 విలువైన చెక్కులను అందజేశారు. గత 20 నెలల కాలంలో ఎమ్మిగనూరు నియోజక వర్గంలో ఇప్పటివరకు 249 మంది లబ్ధిదారులకు రూ.1.96 కోట్ల ఆర్థిక సహాయం అందించబడినట్లు తెలిపారు.పేద, మధ్యతరగతి కుటుంబాలు ఇది ఒక సువర్ణ అవకాశముగా బావిస్తామని, ఇది కూటమి ప్రభుత్వం సాధ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మాచాని మహేష్, మండల అధ్యక్షులు మ వెంకటేష్, గ్రామ అధ్యక్షులు జగదీష్, నాయకులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సౌభాగ్యతో.. మహిళ ఆత్మహత్య

**మహానంది, మార్చి 9, ప్రభాతవార్తః**



ఇంటికి సౌభాగ్యం తీసుకువస్తుందని ఇంటి ముందు అలంకరణ కోసం వాడే సౌభాగ్య పౌడర్ ఆ ఇంటి సౌభాగ్యవతుల ప్రాణాలు బలిగొంటుంది. ప్రభుత్వం నిషేధించినా నేటికి ప్రతి గ్రామంలో సౌభాగ్య పౌడర్‌ను మహిళలు వాడుతున్నారు. ఇటీవల కాలంలో సౌభాగ్యపౌడరు తాగి ఎంతో మంది మహిళలు, యువతులు తమ ప్రాణాలు తీసుకుంటున్నారు. మహానంది మండల పరిధిలోని తమ్మడపల్లి గ్రామంలో మద్దెల కేశమ్మ అనే మహిళ సోమవారం సౌభాగ్యపౌడరు తాగి తనువు చాలించారు. భర్త సుధాకర్ ఆటో తోలుకుంటూ కుంటుబాన్ని పోషించుకుంటున్నారు. గత కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతున్న ఆమె జీవితంపై విరక్తిచెంది తనువు చాలించింది. ఇంటివద్ద సౌభాగ్యపౌడర్‌ను తాగిన ఆమెను గురి ంచిన కుటుంబ సభ్యులు నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతిచెందినట్లు వైద్యులు నిర్థారించారు. పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమెదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# వైసీపీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి బుగ్గన

**బేతంచెర్ల, మార్చి 9, ప్రభాతవార్తః**



పట్టణానికి చెందిన వైసీపీ కార్యకర్త బండికారి భాస్కర్ (52) మృతిపట్ల మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న భాస్కర్ కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక సోమవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి భాస్కర్ భౌతికదేహానికి పూలమాలలు వేసినివాళ్లు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపారు. ఆయన వెంట నగరపంచాయితీ చైర్మన్ చలంరెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబురెడ్డి, పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలున్నారు.

# హెచ్‌పీవీ టీకాపై విద్యార్థినులకు అవగాహన

**కర్నూలు, హాస్పటల్ మార్చి 9 ప్రభాతవార్త :**
కర్నూలు నగరంలోని ముజఫర్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆదిత్య విద్యా నిలయం పాఠశాలలో హెచ్‌పీవీ టీకాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి పద్మావతి విద్యార్థినులకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించడంలో హెచ్‌పీవీ టీకా ప్రాముఖ్యతను వివరించారు. 14-15 సంవత్సరాల మధ్య ఉన్న బాలికలకు ఈ టీకా ఇవ్వడం వల్ల ఈ క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని సుమారు 90 శాతం వరకు తగ్గించవచ్చని తెలిపారు. అలాగే బాలికల వివాహ వయస్సు 18 సంవత్సరాలు పూర్తయ్యాకే జరగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త మహాలక్ష్మి, పాఠశాల ప్రిన్సిపాల్ వాసుదేవయ్య, ప్రాజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.



# అమెరికా సామ్రాజ్యవాదం నశించాలి.. ప్రపంచ శాంతి వర్ధిల్లాలి

**కర్నూలు మార్చి 09 ప్రభాతవార్త ప్రతినిధి :**




ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దాడులు నిరసిస్తూ వార్త కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కర్నూల్ లోని జిల్లా పరిషత్ ఎంపీపీ హాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి. బి. గిడ్డయ్య అధ్యక్షతన సదస్సు నిర్వహించడం జరిగింది.. ఈ సదస్సునుద్దేశించి ప్రముఖ ఆర్థిక సామాజిక విశ్లేషకులు డి. పాపారావు , ప్రోగ్రెసివ్ ఫోరం రాష్ట్ర నాయకులు,కేల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ బుడిగే జమిందార్ మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాద ఆర్థిక వ్యవస్థపతనంలో పడిపోయిందని దానిని అధిగమించడానికి అమెరికా దేశ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అనేక దేశాలపై టారిఫ్లు విధిస్తూ ప్రపంచ పోలీసుల వ్యవహరిస్తున్నాడని, ఒక సార్వభౌమ దేశమైనటువంటి వెనిజులా దేశ అధ్యక్షుడు మధురోను అతని భార్యను ఆ దేశం పై దాడి చేసి అమెరికాలో బందీ చేశాడని, ప్రపంచ సమరం నిలవల్లో 13 శాతం ఆయిల్ నిల్వలు ఉన్నటువంటి ఇరాను అత్యధిక నిలువ ఆయిల్ నిలువలు ఉన్నటువంటి వెనిజులలో అమెరికా అధిపతి నిలుపుకోవడానికి అలాగే నేడు ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దేశాలు దాడి చేసి ఆ దేశ అధ్యక్షుడు కమేనిని అతని కుటుంబాన్ని చంపించి ప్రపంచ పోలీసుల వివరించేందుకు ప్రయత్నం చేస్తున్నాడని కమేని మరణంతో ఇరాన్ పగ తీర్చుకోవడానికి అమెరికా దేశాలైన కువైట్ ఇరాక్ దేశాల లోని అమెరికా సైనిక శిబిరాలపై దాడులు నిర్వహించి యుద్ధం జఠలం చేస్తున్నది. ఇది కొనసాగితే అమెరికా నాటో దేశాలు ఒకపక్క ఇరాన్ రష్యా చైనా ఉత్తరకొరియా వియత్నం మరోపక్క మూడో ప్రపంచ యుద్ధం వచ్చేటువంటి పరిస్థితులు కల్పిస్తున్నాయి. ప్రపంచంలో యుద్ధం వల్ల అనేకమైనటువంటి సమస్యలు ఉత్పన్నమైతాయని ముఖ్యంగా అమాయకులైనటువంటి ప్రజలు పిల్లలు చనిపోతున్నారని యుద్ధాన్నినివారించి, ప్రపంచ శాంతిని కాపాడాలని వారన్నారు. అలాగే భారతదేశం పైన కూడా 18 శాతం సుఖాలు విదేస్తున్నటువంటి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆగడాలకు భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ తల ఒగ్గుతున్నాడని ఇరాన్ దేశ అధ్యక్షుడు కామేని అతని కుటుంబం మృతి చెందిన వెంటనే సంతాప గూడెం తెలియజేయడం ఎంతో విచారకరమని భారతదేశానికి వచ్చినటువంటి ఇరాన్ నావలపై అమెరికా దాడులు చేసినప్పటికీ ఏమి పట్టించుకోలేదని ఇప్పటికీ భారతదేశానికి రష్యా నుండి సమృద్ధిగా చేసుకోవడానికి నెల రోజులు నేనే పర్మిషన్ ఇచ్చానని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చెప్పడం ఎంతో గర్హనీయమని వారన్నారు. కిరణ్ ఇజ్రాయెల్ అమెరికా యుద్ధం అనుద్దంగా మారితే ప్రపంచం అంతమవుతుందని మానవాళి మనుగడకే ప్రమాదం ఏర్పడుతుందని యుద్ధాలు నివారించేందుకు ప్రపంచ శాంతిని కాపాడేందుకు కృషి చేయాలని వారు ఇతవు పలికారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే రామాంజనేయులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి రామచంద్రయ్య సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, ఈరోజు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథంతెలుగుదేశం పార్టీ నాయకులు రాజశేఖర్, ప్రజాస్వామ్య హక్కుల ఐక్యవేదిక జిల్లా నాయకులు రామకృష్ణారెడ్డి, రైతు కూలీ సంఘం నాయకులు సుంకన్న జనవిజ్ఞాన వేదిక నాయకులు బ్రహ్మారెడ్డిహాజరై ప్రసంగించారు.

# నా భూమిని వైకాపా నాయకులు లాక్కున్నారు న్యాయం చేయండి మహాప్రభు

**: గ్రామ సభలో చంద్రబాబుకు ఫిర్యాదు చేసిన అన్నదాత**

**ప్యాపిలి మార్చి9,ప్రభాతవార్త:**
ఇంట్లోకి రానివ్వకుండ, పొలం లోకి రానివ్వకుండ మా భూమిని వైకాపా నాయకులు లాకుంటే తానేం చేయాలని మండల పరిధిలోని పోతుదొడ్డి గ్రామానికి చెందిన బోలెం రామచంద్ర సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకొని వచ్చారు. డోన్ మండల పరిధిలోని కొత్త బురుజు గ్రామంలో సోమవారం రైతులకు నూతన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఏమి తప్పులు జరిగిన గ్రామ పంచాయతీలోని పెట్టి ప్రజల ముందర సమస్యను



పరిష్కరిస్తామని స్పష్టం చేశారు.. తప్పు చేసిన వారు ఎంత పెద్ద వారైనా విడిచిపెట్టి ప్రసక్తే లేదని, భూములను ఎవరైనా ఆక్రమిస్తే చర్యలు తప్ప చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతు సమస్య ఏమిటంటే ఆర్డిఓను ముఖ్యమంత్రి ప్రశ్నించారు. కంకర మిషన్ పక్కన ఉన్న అసైన్డ్ భూమిని ఇవ్వాలని రామచంద్ర కొడుతున్నారని, అయితే అసైన్డ్ భూమి వేరే వ్యక్తి పేరుతో ఉందని ముఖ్యమంత్రికి విన్నవించారు. మాజీ మంత్రి బుగ్గన బంధువులు తన పొలాన్ని ఆక్రమించారని, అదే విధంగా తనపై నాలుగు సార్లు దాడి చేయడానికి ప్రయత్నించారని ప్యాపిలి పోలీసుస్టేషన్లో ఫిర్యాది చేసిన సీఐ చర్యలు తీసుకోలేదని రైతు రామచంద్ర ముఖ్యమంత్రికి విన్నవించారు. పూర్తిస్థాయిలో రికార్డులను పరిశీలించి మంత్రికి ఇవ్వాలని ఆర్డిఓను ముఖ్యమంత్రి ఆదేశించారు. పొరపాటు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్డిఓ ను హెచ్చరించారు. గ్రామ సభలో రైతులు తమ దృష్టికి తీసుకొని వచ్చిన సమస్యలను పరిష్కరించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# జ్యోతి వేడుకలకు.. వైద్య భద్రత

**- భారీ భక్తుల రద్దీ నేపథ్యంలో అంబులెన్సు ఏర్పాటు**

**నంద్యాల, మార్చి 9, ప్రభాతవార్త ప్రతినిధిః**
ఉగాది సందర్భంగా నందవరం క్షేత్రంలో నిర్వహిస్తున్న జ్యోతి వేడుకలకు భారీ భక్తులు తరలివచ్చే అవకాశం ఉండడంతో వైద్యభద్రతపై ప్రత్యేక దృష్టిసారిస్తున్నారు. ఈమేరకు అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఎమర్జెన్సీ అంబులెన్సు ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించినట్లు సమాచారం. మార్చి 19 నుంచి 25 వరకు జ్యోతి వేడుకలు జరగనున్నాయి ముఖ్యంగా 21, 22 తేదిల్లో కీలక కార్యక్రమాలు ఉండడంతో ఈరెండు రోజుల్లో సుమారు 1.50 లక్షల నుంచి 2 లక్షల వరకు భక్తులు పాల్గొనేఅవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శనం చేసుకునేలా ఈ వేడుకలను రాష్ట్రమంత్రి బీసీ జనార్థన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు తెలుస్తోంది. అదేసమయంలో భక్తుల భద్రత, ఆరోగ్య పరిరక్షణకు కూడ చర్యలు ప్రారంభించారు. ఈనేప ధ్యంలో నందవరం ఆలయ ఈవో నల్లకాలువ శ్రీని వాసరెడ్డి,జిల్లా సీనియర్ వైద్యులు డా.హరినాథ్ రెడ్డితో చర్చలు జరిపినట్లు తెలిపారు. మహానంది క్షేత్రంలో కూడ శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా కూడ డాక్టర్ హరినాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటుచేసి భక్తులకు వైద్యసేవలు అందించిన విషయం తెలిసిందే.



అదేవిధంగా నంద్యాల క్రిటికల్ కేర్ ఇండస్ సాయి బాలాజీ నర్సింగ్‌హోమ్ అసుపత్రులకు చెందిన వైద్యులు కూడ అవసరమైతే వైద్యసేవలు అందించేందుక ముందుకు వచ్చినట్లు తెలిపారు.

# పర్మిట్ రూమ్‌లో గొడవ.. కత్తిపోట్ల కేసులో ఐదుగురు అరెస్టు

**కర్నూలు హాస్పిటల్ మార్చి 09 ప్రభాతవార్త:**
మద్యం సేవిస్తున్న సమయంలో జరిగిన ఘర్షణలో వ్యక్తిపై కత్తితో దాడి చేసిన ఐదుగురు ముద్దాయిలను కర్నూలు మూడవ పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. సోమిశెట్టి నగర్‌కు చెందిన కోడె తిరుమలేష్ 7 వ తేదీ మధ్యాహ్నం సమయంలో నంద్యాల చెక్ పోస్ట్ సమీపంలోని జోహరాపురం రోడ్డులో ఉన్న ఒక పర్మిట్ రూమ్‌లో కూర్చుని ఉండగా ఈ ఘటన జరిగింది. అదే సమయంలో అక్కడ మద్యం సేవిస్తున్న కరికాల షణ్ముఖ రాజు, మరాటి రాకేష్ కుమార్, బోయ సుధీర్ కుమార్, వెంగోటి మహీధర్, బి. భవానీ ప్రకాష్ సింగ్, కటిక ఇర్ఫాన్ గట్టిగా అరుస్తూ గోల చేయసాగారు. దీనిని తిరుమలేష్ ప్రశ్నించడంతో ఆగ్రహించిన ముద్దాయిలు అతడితో గొడవకు దిగి, చంపుతామని బెదిరించారు. ఈ క్రమంలో తిరుమలేష్ తన సన్నిహితులకు ఫోన్ చేయగా వారు అక్కడికి చేరుకున్నారు. ఇరువర్గాల మధ్య మాట మాట పెరిగి తోపులాట జరగడంతో, ముద్దాయి షణ్ముఖ రాజు తన వద్ద ఉన్న పిడిబాకుతో తిరుమలేష్ చాతి, ఎడమ చేయి భాగాల్లో పొడిచి గాయపరిచాడు. మిగిలిన వారు కూడా అతడిపై దాడికి పాల్పడ్డారు. గాయపడిన వ్యక్తిని కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించగా, బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. జిల్లా పోలీసు అధికారి విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు డిఎస్పి బాబు ప్రసాద్ మార్గదర్శకత్వంలో సిఐ శేషయ్య పర్యవేక్షణలో ఎస్ఐ బాల నరసింహులు సిబ్బందితో కలిసి సాంకేతిక పరిజ్ఞానంతో నిందితులను గుర్తించారు. 08.03.2026 సాయంత్రం 18.30 గంటలకు టీవీ టవర్ వెనుక నిందితులను అదుపులోకి తీసుకుని, దాడికి వాడిన కత్తిని స్వాధీనం చేసుకున్నారు. న్యాయస్థానం వీరికి 14 రోజుల రిమాండు విధించింది.

# ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు

**ఆత్మకూరు మార్చి 7 ప్రభాతవార్త :**
సోమవారం మండల పరిధిలోని , కృష్ణాపురం గ్రామం ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించామని పి ఆర్ టి యు నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్ బాష, తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి మనోరంజని ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా మండల విద్యాధికారి మేరీ మార్గరెట్, గర్ల్ హై స్కూల్ హెడ్ మాస్టర్ ఉమారాణి, వెంకటాపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి లలిత కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిఆర్ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్ బాష మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం వారికి విద్య, సమానత్వం, గౌరవం, రక్షణ కల్పించాలని. స్త్రీ యొక్క అభిప్రాయాలకు గౌరవం ఇవ్వాలని తెలిపారు. మహిళా ఉపాధ్యాయులకు శాలువ, పూల మాల, మెమంటో లతో ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ పి ఆర్ టి యు మహిళ ఉపాధ్యాయుల కోసం 5 ప్రత్యేక సెలవులు, పిల్లల వయస్సు పరిమితి లేకుండా 180 రోజుల చైల్డ్ కేర్ లీవ్స్, మెటర్నిటీ లీవ్ సౌకర్యాలను సాధించిందని ఈ సందర్భంగా తెలిపారు. మహిళల అభ్యున్నతి కోసం. పాటుపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పి నూర్ మొహమ్మద్, హుస్సేన్ సాహెబ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎం చంద్రశేఖర్, ఆత్మకూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సి ప్రదీప్ కుమార్ జి హనుమంతు, ఉపాధ్యాయులు నూరుల్లా, జనార్ధన్ రావు, శోభన్ బాబు, తదితరులు పాల్గొన్నారు



# ఆర్టీసీ బండి.. ఇంతేనండి..!



**కోసిగి, మార్చి 9, ప్రభాతవార్త :**
ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం.. సుఖమయం.. అంటూ గొప్పలు చెప్పే ఆర్టీసీ యాజమాన్యం ఆచరణలో విఫలమవుతోంది.. కారణం నిర్వహణ కొరవడింది..సోమవారం కోసిగి నుండి ఆదోనికి వెళ్లే ఆదోని డిపో బస్సు బస్టాండ్ నుండి బయటికి రాగానే కోసిగిలోని బస్టాండ్ బయట వద్ద ఆగి పోయింది..స్టార్ట్ చేసేందుకు సెల్ఫ్ లేదు..పాపం కండక్టర్“బాబ్బాబు బండి బెట్టు చేస్తోంది.. తలో చేయి పట్టండి”..అంటూ ప్రయాణికులను వేడుకున్నారు. దిగొచ్చిన ప్రయాణికులు, గ్రామస్తులు ఒకటి కాదు, రెండు కాదు సుమారు పదిమీటర్లు తోస్తేగానీ కదల్లేదు..జగమొండి..ఇక్కడెలాగో కాలం గడిచింది. మరీ జనసంచారం లేని ప్రాంతంలో ఆగి ఉంటే పరిస్థితి ఏమని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు..ఇలాంటివి కోసిగి ప్రాంతంలో సహజమే..రోజూ ఏదో ఒక చోట బస్సులు నిలచిపోవడం..దానిని తోయడం సర్వసాధారణమయింది..ఇప్పటికైనా ఇలాంటి సెల్ఫ్ లేని బస్సులను నడపకూడదని ప్రయాణికులు కోరారు. కాగా ప్రభుత్వం ఉచిత ప్రయాణం చేయడంతో బస్సుల ఆలనా, పాలన కరువైనట్లు తెలుస్తోంది..

# రామసుబ్బమ్మ మృతికి నివాళులు

**: మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి**



**బనగానపల్లె, మార్చి 9 ప్రభాతవార్త:**
పట్టణంలోని రాజు కాలనీకి చెందిన రామసుబ్బమ్మ (83) అనారోగ్య కారణాలతో మృతి చెందగా, ఆమె మృతదేహానికి బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాజు కాలనీకి చెందిన వెంకటరామిరెడ్డి తల్లి, 100వ బూత్ వైఎస్సార్సీపీ పార్టీ కమిటీ కన్వీనర్ సత్యంరెడ్డి మేనత్త అయిన రామసుబ్బమ్మ అనారోగ్యంతో కన్నుమూశారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆమె నివాసానికి చేరుకుని మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త దోనపాటి యాగంటి రెడ్డి, వైఎస్సార్సీపీ జిల్లా ప్రధాన ప్రచార కార్యదర్శి సిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, ఎర్రగుడి రామసుబ్బారెడ్డి, పాపిరెడ్డి రామసుబ్బారెడ్డి, మిట్టపల్లి చిన్నన్న, కొప్పెర్ల శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కడివెళ్ల గ్రామంలో తాగునీటి సమస్య..!

**: తాగు నీరు శాశ్వత పరిష్కారం కోసం కలెక్టర్‌కు పిర్యాదు.**

**ఎమ్మిగనూరు రూరల్,మార్చి9 ప్రభాతవార్త:**



మండలం పరిధిలోని కడివెళ్ల గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని గ్రామా ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. గతములో అధి కారులు కు, నాయకులు చెప్పిన పరిష్కారం చేయలేదు. కాబ్బటి గ్రామ ప్రజలు జి. రాజశేఖర్,కాలనీ వాసులు జిల్లా అధికారులకు పీజీ ఆర్ఎస్ ద్వారా ఫిర్యాదు చేశారు. సోమవారం గ్రామ ప్రజలు మాట్లాడుతూ సోమవారం కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో గ్రామములోని ఎస్ సి కాలని ప్రజలు గత కొన్ని రోజులుగా తాగునీటి సమస్య కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, నాయకులు స్పందించి ఇకనైనా గ్రామంలో గత కొన్ని సంవత్సరాలు గా వేసవి వచ్చిదంటే తాగునీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో దూర ప్రాంతాల నుంచి నీటిని సైకిల్ పైన, స్కూటర్ పైన, ఏమి లేని వారికి దాదాపు రెండు కిలోమీటర్లు మేర నడుచుకుంటూ మోసుకొని రావాల్సిన పరిస్థితి ఏర్పాడుతున్నది. కాబ్బట్టి అధికారులు స్పధించి త్రాగు నీటి సమస్య రాకుండా శాశ్వత పరిస్కారం చూపాలని గ్రామ ప్రజలు కోరారు.

# పాముకాటుకు గురై రైతు మృతి

**కొత్తపల్లి, మార్చి 9, ప్రభాతవార్తః**
పాముకాటుకు గురై రైతు మృతిచెందిన సంఘటన ఎర్రమఠం గ్రామంలో చోటుచేసుకుంది.స్థానికుల వివరాల మేరకు కొత్తపల్లి మండలం ఎర్రమఠం గ్రామానికి చెందిన రైతు నాగరాజు (50) ఫిబ్రవరి 28న పొలానికి వెళ్లి నీరు పెడుతున్న సమయంలో నాగుపాము కాటువేయడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆత్మకూరు ప్రభుత్వ వైద యశాలకు తరలించారు. ప్రథమచికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. నాగరాజు చికిత్స పొందుతూ కోలుకోలేక సోమవారం మృతిచెందారు. ఈఘటనపై కొత్తపల్లి హెడ్‌కానిస్టేబుల్ రవీంద్రబాబు మృతుని తండ్రి పుల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు తెలిపారు.